ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -162 | పేజీలు - 8 | వెల - 03/- | బుధవారం17 సెప్టెంబర్ 2025

## డ్రగ్స్ కేసుల్లో చిక్కుకున్న 16,000 మంది
# విదేశీయుల బహిష్కరణ



- మాదకద్రవ్యాల ముఠాలపై కేంద్ర ప్రభుత్వం భారీ చర్యలు
- ఎన్‌సీబీ నివేదిక ఆధారంగా కేంద్ర హోం శాఖ నిర్ణయం
- జాబితాలో బంగ్లాదేశ్, నైజీరియా, మయన్మార్ దేశీయులు
- కొత్త వలస చట్టం నిబంధనల ప్రకారం బహిష్కరణ ప్రక్రియ
- ప్రస్తుతం వివిధ రాష్ట్రాల్లో డిటెన్షన్ కేంద్రాల్లో ఉన్న విదేశీయులు

మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. దేశవ్యాప్తంగా డ్రగ్స్ సంబంధిత కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న సుమారు 16,000 మంది విదేశీ పౌరులను దేశం నుంచి బహిష్కరించేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. మిగతాది 2లో...

## తదుపరి దర్యాప్తుకు
# మేం రెడీ




- వివేకా హత్య కేసులో కీలక పరిణామం..
- : సుప్రీంకోర్టుకు తెలిపిన సీబీఐ
- వివేకా హత్య కేసుపై సుప్రీంకోర్టులో విచారణ
- తదుపరి దర్యాప్తుకు సిద్ధంగా ఉన్నామన్న సీబీఐ

**ఢిల్లీ సెప్టెంబర్ 16, (రిపబ్లిక్ న్యూస్)**
మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో తదుపరి దర్యాప్తు చేపట్టేందుకు తాము సంసిద్ధంగా ఉన్నామని కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) సుప్రీంకోర్టుకు తెలియజేసింది. పిటిషనర్లు కోరుతున్నట్లుగా విచారణను ముందుకు తీసుకెళ్లడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే దీనిపై న్యాయస్థానం నుంచి స్పష్టమైన ఆదేశాలు రావాల్సి ఉందని సీబీఐ పేర్కొంది. మిగతాది 2లో...

## ఈ ధరలతో రైతు ఎలా బతకాలి?



- రైతుకు రూ.3, బయట రూ.32.. ఇదేం పాలన?: చంద్రబాబు సర్కార్‌పై జగన్ ఫైర్
- కర్నూలులో కిలో ఉల్లి రూ.3, టమాటా రూ.1.5కు పడిపోయిందని జగన్ ఆవేదన
- ప్రభుత్వ కొనుగోలు హామీలు ప్రకటనలకే పరిమితమయ్యాయని ఆరోపణ
- ప్రభుత్వం వెంటనే పంటలను కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్

2లో.



# ఉద్యమంలా స్వచ్ఛాంధ్ర

- రెండు నెలల్లో ఆన్‌లైన్‌లో వంద శాతం ఫైళ్లు
- ఫోరెన్సిక్ ఆడిటింగ్ లాంటివి కూడా తెస్తాం
- రెవెన్యూ శాఖ పనితీరు పెరగాల్సిందే
- రెవెన్యూలో త్వరితగతిన టెక్నాలజీ ఇంటిగ్రేషన్ పూర్తి
- చేతివృత్తులు, కులవృత్తులకు ఇతోధిక ప్రోత్సాహం
- రెండోరోజు కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు




**అమరావతి, సెప్టెంబర్ 16, (రిపబ్లిక్ న్యూస్):** రెండు నెలల్లో వంద శాతం ఫైళ్లు ఆన్‌లైన్‌లో ఉండాల్సిందేనని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మ్యానిపులేషన్ లేకుండా ఫోరెన్సిక్ ఆడిటింగ్ లాంటివి కూడా తెస్తామన్నారు. :డేటా లేక్, ఆర్టీజీఎస్ లెన్స్, అవేర్ 2.0 అంశాలపై రెండోరోజు కలెక్టర్ల సదస్సులో చంద్రబాబు సమీక్షించారు. ఎన్నిసార్లు చెబుతున్నా రెవెన్యూశాఖ సంతృప్త స్థాయిలో సేవలు అందించట్లేదని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్లు చూసే దస్త్రాల క్వాలిటీ-ఎంత ఉందో కూడా తనిఖీ చేస్తామన్నారు. నెక్స్ట్ జెన్ టెక్నాలజీ వైపు మనం ముందడుగు వేయాలని ఈ సందర్భంగా కలెక్టర్లకు చంద్రబాబు సూచించారు. మిగతాది 2లో...



2లో.

## సాంప్రదాయ యుద్ధాలకు
# కాలం చెల్లింది

కొత్త సవాళ్లకు సిద్ధంగా ఉండండి

: సైన్యానికి రాజ్‌నాథ్ సింగ్ పిలుపు

## బెట్టింగ్ యాప్ కేసులో యువరాజ్, సోనూ సూద్‌లకు ఈడీ సమన్లు

### 1xBet బెట్టింగ్ యాప్ కేసులో దర్యాప్తు ముమ్మరం చేసిన ఈడీ

- మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్పలకు సమన్లు
- నటుడు సోనూ సూద్‌ను కూడా విచారణకు పిలిచిన అధికారులు
- గతంలో శిఖర్ ధావన్, సురేశ్ రైనాలను ప్రశ్నించిన ఈడీ



2లో.

## మందుల రీ-లేబులింగ్
# తప్పనిసరి కాదు



- మందుల రీ-లేబులింగ్‌పై ఫార్మా కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం ఊరట
- మార్కెట్లో ఉన్న పాత స్టాక్‌ను వెనక్కి పిలవాల్సిన అవసరం లేదని స్పష్టీకరణ

**ఢిల్లీ సెప్టెంబర్ 16, (రిపబ్లిక్ న్యూస్)**
ఫార్మాస్యూటికల్ రంగానికి కేంద్ర ప్రభుత్వం భారీ ఊరటనిచ్చింది. కొన్ని వైద్య పరికరాలపై జీఎస్టీ రేట్లను ఇటీవల తగ్గించిన నేపథ్యంలో, మార్కెట్లో ఇప్పటికే ఉన్న మిగతాది 2లో...

## తిరుపతిలో
# విగ్రహం వార్

- శ్రీమహావిష్ణువు విగ్రహానికి ఘోర అపచారం : భూమన కరుణాకర్ రెడ్డి
- అది విష్ణుమూర్తి విగ్రహం కాదు, శనీశ్వరుడిది : భూమనపై భానుప్రకాశ్ రెడ్డి ఫైర్



**తిరుమల , సెప్టెంబర్ 16, (రిపబ్లిక్ న్యూస్)**
పుణ్యక్షేత్రం పవిత్రతకు భంగం వాటిల్లేలా ఘోర అపచారం జరిగిందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. భక్తులు ఎంతో పవిత్రంగా భావించే అలిపిరి నడకమార్గం వద్ద శ్రీమహావిష్ణువు విగ్రహాన్ని టీటీడీ యాజమాన్యం నిర్లక్ష్యంగా పడేసిందని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక వీడియోను విడుదల చేశారు.

## విద్రోహ శక్తుల పట్ల
# అప్రమత్తత అవసరం

- సమాజంలో వైషమ్యాలు సృష్టించే శక్తులు పేట్రేగిపోతున్నాయి
- సామాజిక వర్గాల మధ్య అంతరాలు సృష్టించే యత్నాలు పెరిగిపోయాయి
- సోషల్ మీడియా పోస్టులు, ఫ్లెక్సీలపై నిఘా ఉంచండి
- మహిళల భద్రతలకు ప్రాధాన్యత ఇవ్వండి.. సుగాలి ప్రీతి కేసుపై ప్రత్యేక శ్రద్ధ చూపండి
- డ్రగ్స్ వ్యాప్తిపై ఉక్కుపాదం మోపాలి
- కలెక్టర్లు, ఎస్పీల సదస్సులో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**అమరావతి, సెప్టెంబర్ 16, (రిపబ్లిక్ న్యూస్)**
సమాజంలో వైషమ్యాలు సృష్టించేలా, సామాజికవర్గాల మధ్య అంతరాలు పెంచేలా ఈ మధ్య కొన్ని శక్తులు పేట్రేగిపోతున్నాయి. అలాంటి శక్తుల కదలికల పట్ల నిరంతరం నిఘా ఉంచాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు అధికారులకు సూచించారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు సమష్టిగా కష్టపడదామని పిలుపునిచ్చారు. సామాజిక వర్గాల మధ్య గొడవలుపెట్టేలా పెడుతున్న ఫ్లెక్సీలు, సామాజిక మాధ్యమాల్లో పోస్టులు, సభలు సమావేశాలపై పోలీసులు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి... అలాంటి శక్తులను ముందస్తుగా గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. రాష్ట్రంలోకి పెట్టుబడులు రాకుండా, అభివృద్ధిని నిరోధించే విధంగా ప్రజల్లో వైషమ్యాలు సృష్టించేందుకు, మిగతాది 2లో...



# మందుల రీ-లేబులింగ్ తప్పనిసరి కాదు

మందుల ప్యాకెట్లపై కొత్త ధరల స్టిక్కర్లను తప్పనిసరిగా అంటించాలన్న నిబంధనను రద్దు చేసింది. సెప్టెంబర్ 22లోపు మార్కెట్లోకి విడుదలైన స్టాక్‌ను వెనక్కి పిలవడం లేదా రీ-లేబులింగ్ చేయడం తప్పనిసరి కాదని ఫార్మాస్యూటికల్స్ విభాగం స్పష్టం చేసింది.

ఈ నెల ప్రారంభంలో జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో వైద్య పరికరాలపై జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించిన విషయం తెలిసిందే. ఈ మార్పు నేపథ్యంలో, మార్కెట్లో ఉన్న పాత స్టాక్‌ను రీ-లేబుల్ చేయడం ఆచరణ సాధ్యం కాదని, ఇది ఖర్చుతో కూడుకున్న వ్యవహారమని ఫార్మా పరిశ్రమ ఆందోళన వ్యక్తం చేసింది. దీనిపై స్పందించిన నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (ఎన్‌పీపీఏ) ఒక కీలక ప్రకటన జారీ చేసింది.పాత స్టాక్‌ను వెనక్కి పిలవాల్సిన అవసరం లేకుండా, సవరించిన ధరలతో కూడిన జాబితాను కంపెనీలు జారీ చేస్తే సరిపోతుందని తెలిపింది. ఈ కొత్త ధరల జాబితాను డీలర్లు, రిటైలర్లతో పాటు రాష్ట్ర డ్రగ్ కంట్రోలర్లకు, ప్రభుత్వానికి అందించాలని సూచించింది. రిటైలర్లు తమ వద్ద ఆ జాబితాను వినియోగదారులకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని ఆదేశించింది. దీనివల్ల మందుల సరఫరాలో ఎలాంటి అంతరాయాలు ఉండవని, రోగులకు మందుల కొరత ఏర్పడదని ప్రభుత్వం భావిస్తోంది.

**మరిన్ని సంస్కరణలు అవసరం: ఏఐఎంఈడీ**

జీఎస్టీలో మరిన్ని సంస్కరణలు చేపట్టాలని అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ మెడికల్ డివైస్ ఇండస్ట్రీ (ఏఐఎంఈడీ) కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేసింది. ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) రిఫండ్లలో ఉన్న పరిమితులు, ఇన్వర్టెడ్ డ్యూటీ సమస్యలను పరిష్కరించాలని కోరింది. సర్వీసులు, క్యాపిటల్ గూడ్స్‌పై చెల్లించిన ఐటీసీకి కూడా రిఫండ్ అనుమతించాలని, ఇన్‌పుట్స్‌పై ఒకే విధంగా 5 శాతం జీఎస్టీ విధించాలని సూచించింది.

ఏఐఎంఈడీ ఫోరమ్ కోఆర్డినేటర్ రాజీవ్ నాథ్ మాట్లాడుతూ, "ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్ వంటి దేశాల్లో ఇన్‌పుట్స్‌పై చెల్లించిన జీఎస్టీకి పూర్తి రిఫండ్ ఇస్తున్నారు. దీనివల్ల వ్యాపారాలకు ఆర్థిక ఇబ్బందులు తప్పుతాయి. మన దేశంలోనూ ఇలాంటి సంస్కరణలు తీసుకువస్తేనే ఆరోగ్య సంరక్షణ ఖర్చులు తగ్గుతాయి... 'మేక్ ఇన్ ఇండియా' బలోపేతం అవుతుంది" అని అభిప్రాయపడ్డారు.

# తిరుపతిలో విగ్రహం వార్

అలిపిరిలోని పాత చెక్ పాయింట్ వద్ద ఉన్న కారు పార్కింగ్ ప్రాంతంలో మలమూత్రాలు, మద్యం సీసాలు పడేసే చోట విష్ణుమూర్తి విగ్రహాన్ని వదిలేయడం దారుణమని భూమన ఆవేదన చెందారు. ఆ విగ్రహాన్ని చూస్తుంటే కన్నీళ్లు ఆగడం లేదని ఆయన వాపోయారు. హైందవ ధర్మం పట్ల, హిందూ దేవతల విగ్రహాల పట్ల ప్రస్తుత టీటీడీ యాజమాన్యం ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందో చెప్పడానికి ఇదే నిదర్శనమని ఆయన మండిపడ్డారు. ఈ ఘటనకు పూర్తి నైతిక బాధ్యత వహిస్తూ టీటీడీ చైర్మన్, పాలకమండలి సభ్యులు తక్షణమే తమ పదవులకు రాజీనామా చేయాలని భూమన కరుణాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ తీవ్రమైన విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందించాలని కోరారు. హిందుత్వ సంస్థలు, మఠాధిపతులు ఈ అపచారాన్ని గమనించి మేల్కోవాలని ఆయన పిలుపునిచ్చారు. టీటీడీ నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతూ, విగ్రహం ఉన్న ప్రదేశాన్ని చూపిస్తూ ఆయన వీడియో





విడుదల చేశారు.

**అది విష్ణుమూర్తి విగ్రహం కాదు, శనీశ్వరుడిది: భూమనపై భానుప్రకాశ్ రెడ్డి ఫైర్**

టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలపై టీటీడీ పాలకమండలి సభ్యులు తీవ్రంగా స్పందించారు. అలిపిరి వద్ద నిర్లక్ష్యంగా పడేశారని చెబుతున్న విగ్రహం శ్రీ మహావిష్ణువుది కాదని, అది శనీశ్వరుడి విగ్రహమని వారు స్పష్టం చేశారు. టీటీడీ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే భూమన పథకం ప్రకారం అసత్య ప్రచారాలు చేస్తున్నారని వారు మండిపడ్డారు.

టీటీడీ సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.. అలిపిరి వద్ద ఉన్న శిల్పకళా క్వార్టర్స్‌కు, టీటీడీకి ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు. "బెంగళూరుకు చెందిన ఓ భక్తుడు అక్కడి శిల్పులకు శనీశ్వరుడి విగ్రహం కోసం ఆర్డర్ ఇచ్చారు. కానీ, తర్వాత దానిని తీసుకువెళ్లలేదు. ఆ విగ్రహాన్ని చూపించి భూమన అసత్య ప్రచారం చేస్తున్నారు. ఆయనకు శనీశ్వరుడి విగ్రహానికి, మహావిష్ణువు విగ్రహానికి కూడా తేడా తెలియకపోవడం విచారకరం" అని ఎద్దేవా చేశారు. ఈ తప్పుడు ప్రచారానికి గాను కరుణాకర్ రెడ్డి భక్తులందరికీ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.మరో సభ్యుడు, ఎమ్మెల్యే ఎంఎస్ రాజు కూడా భూమనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కరుణాకర్ రెడ్డితో పాటు వైసీపీ సోషల్ మీడియా విభాగం కూడా టీటీడీపై బురదజల్లే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. "టీటీడీపై నిరాధారమైన వార్తలు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా రాబోయే పాలకమండలి సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంటాం. భూమన చేసే ఫేక్ ప్రచారాన్ని భక్తులు నమ్మవద్దు" అని సూచించారు. కరుణాకర్ రెడ్డి అసలు హిందువే కాదని ఎంఎస్ రాజు తీవ్ర ఆరోపణలు చేశారు.

# విద్రోహ శక్తుల పట్ల అప్రమత్తత అవసరం

రాష్ట్రంలో అలజడి సృష్టించేందుకు కొందరు చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలని చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు శాంతిభద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. మంగళవారం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు నేతృత్వంలో జరిగిన కలెక్టర్లు, ఎస్పీల సమావేశంలో ఇతర మంత్రివర్గ సహచరులతో కలసి శ్రీ పవన్ కళ్యాణ్ గారు పాల్గొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతోపాటు పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "మహిళల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యమివ్వాలి. వారి రక్షణ విషయంలో ఖచ్చితమైన లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు వెళ్లాలి. సుగాలి ప్రీతి కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుని ముందుకు తీసుకువెళ్లాలి. ఆ కుటుంబానికి త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలి. సాంఘిక సంక్షేమ హాస్టళ్ల వద్ద, ముఖ్యంగా బాలికల హాస్టళ్ల వద్ద సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయాలి. సంక్షేమ హాస్టళ్ల వద్ద జరుగుతున్న నేరాలు వెలుగులోకి రావడం లేదు.

**శబ్ద కాలుష్య కారకాలపై పరిమితులు అవసరం**

రాష్ట్రంలో గత ప్రభుత్వంలో జరిగిన సంఘటనల దృష్ట్యా ఆలయాలు, ప్రార్ధనా మందిరాల వద్ద నిఘా విస్తృతం చేయండి. ఆలయాల ధ్వంసానికి పాల్పడే శక్తుల పట్ల అప్రమత్తత అవసరం. శబ్ద కాలుష్యానికి కారణం అవుతున్న డీజేలు, మైకుల అనుమతుల వ్యవహారంలో పరిమితులు పాటించాలి. ముఖ్యంగా మతపరమైన కార్యక్రమాలు, సినిమా ఫంక్షన్లలో డిసిబెల్ ప్రమాణాలను పాటించేలా చర్యలు తీసుకోండి.



రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ వ్యాప్తిపై ఉక్కుపాదం మోపాలి. గంజాయి, డ్రగ్స్ రవాణా, మార్కెటింగ్ చేసే వారిపై దృష్టి పెట్టండి. ముఖ్యంగా కళాశాలలు, స్కూళ్ల వద్ద అమ్మకాలు సాగించే శక్తులపై నిఘా ఉంచితే అసలు నింధితులను పట్టుకోవచ్చు. డ్రగ్స్, గంజాయి సప్లయ్ చైన్ ను బ్రేక్ చేస్తే సమాజంలో చాలా వరకు నేరాలు తగ్గుతాయి. దీనిపై అన్ని జిల్లాల ఎస్పీలు ప్రత్యేకంగా దృష్టి సారించాలి. డ్రగ్స్, గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్ సాకారం కావాలన్నదే మనందరి లక్ష్యం కావాలి.

**తీవ్ర నేరాల సంఖ్య అదుపులోకి రావాలి**

డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ తదితర ప్రాంతాల్లో ఇటీవల కులాల మధ్య సమస్యలు తలెత్తాయి. సినిమా హీరోలు, నాయకులకు ఫ్లెక్సీలు వేసే సమయంలో కూడా కులాలను తీసుకువస్తున్నారు. అలాంటి ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేసే వారిని కట్టడి చేయాలి. శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో కఠినంగా వ్యవహరించండి. అవసరం అయితే లా అండ్ ఆర్డర్ పరిరక్షణకు ప్రజల నుంచి సహకారం తీసుకోవాలి. ప్రజలతో స్నేహంగా మెలగండి. అదే సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించాల్సిన అవసరం లేదు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గాలి. తీవ్రమైన నేరాల సంఖ్య అదుపులోకి రావాలి. వచ్చే ఏడాది కాలంలో తీవ్రంగా పరిగణించబడే నేరాల సంఖ్యలో 33 శాతం తగ్గుదల కనబడాలి" అన్నారు.

# ఉద్యమంలా స్వచ్ఛాంధ్ర





ఆర్టీజీ జిల్లా కేంద్రాలు అక్టోబర్ చివరి నాటికి సిద్ధమవుతాయని చెప్పారు. ఇకపోతే రాష్ట్రంలో జనవరి నుంచి వ్యర్థం అనేది ఎక్కడా కనిపించకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. స్వచ్ఛభారత్ కోసం ఏ జిల్లాలో పైలట్ ప్రాజెక్టు చేపట్టినా..అది రాష్ట్రమంతా వర్తింపజేయాలని సూచించారు. రాష్ట్రంలో స్వచ్ఛాంధ్రప్రదేశ్‌ను ఉద్యమంగా చేపట్టనున్నట్లు తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద ఘన వ్యర్థాల షెడ్ల నిర్మాణానికి కేంద్రానికి లేఖ రాయాలని నిర్ణయించారు. కలెక్టర్ల సదస్సులో స్వచ్ఛాంధ్ర, అటవీ, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. గిరిజన, వెనుకబడిన ప్రాంతాల్లో వెదురుతో చేసే ఉత్పత్తుల కోసం ఓ కార్యక్రమాన్ని రూపొందించాలని కోరారు. చేసేలా చూడాలని కలెక్టర్లకు సూచించారు. చేతివృత్తులు, కులవృత్తులు దెబ్బతినకుండా కాపాడాలన్నారు. సీసీ రోడ్ల నిర్మాణం సమయంలో కాలువల కోసం మళ్లీ తవ్వకుండా పైపులైన్లు పెట్టేలా ఎస్ఓపీ చేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అర్బన్ సౌకర్యాలతో మోడల్ పంచాయతీలను తీర్చిదిద్దాలని ఆదేశించారు. స్వచ్ఛత అంటే.. శుభ్రత ఒక్కటే కాదు, ప్రజల ఆలోచన కూడా మారాలన్నారు. సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2 తేదీ వరకు స్వచ్ఛతాహీ సేవ చేపట్టాలని తెలిపారు. సర్క్యులర్ ఎకానమీ పాలసీలు జరగాలన్నారు. ఐదు జోన్లలో ఐదు సర్క్యులర్ ఎకానమీ పార్కులు ఏర్పాటు- చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు ఉన్నా.. డ్రెయిన్లు సరిగ్గా లేవని మేజిక్ డ్రైన్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు.. రెవెన్యూలో టెక్నాలజీ ఇంటిగ్రేషన్ త్వరితగతిన పూర్తి చేయాలని చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూ, భూములు, ఆదాయార్జన శాఖలపై కలెక్టర్ల సదస్సులో చర్చించారు. సింహాచల భూముల పంచ గ్రామాల సమస్యను తక్షణం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పీజీఆర్ఎస్‌లో వచ్చిన ఫిర్యాదులు పెద్దమొత్తంలో పరిష్కారం అవుతాయని తెలిపారు పోలీసు, రెవెన్యూ విభాగానికి వచ్చిన ఫిర్యాదులో 70 శాతం మేర ఉన్నాయని గుర్తుచేశారు. ఆర్ఓఆర్‌కు సంబంధించిన ఫిర్యాదులే ఎక్కువగా ఉన్నాయని వివరించారు. గత పాలకుల తప్పులతో ఈ స్థాయిలో ఏపీలో రెవెన్యూ, భూ వివాదాల ఫిర్యాదులు వచ్చాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ఈ ధరలతో రైతు ఎలా బతకాలి?

**రైతుకు రూ.3, బయట రూ.32.. ఇదేం పాలన?: చంద్రబాబు సర్కార్‌పై జగన్ ఫైర్**

ఉల్లి, టమాటా పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టపోతున్నారని, ఇందుకు చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే కారణమని వైసీపీ అధినేత జగన్ మండిపడ్డారు. ఈ మేరకు తన 'ఎక్స్' ఖాతా వేదికగా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.పంట ధరల పతనంలో చంద్రబాబు ప్రభుత్వం కొత్త రికార్డులు సృష్టిస్తోందని జగన్ ఎద్దేవా చేశారు. "కర్నూలులో కిలో ఉల్లి ధర కేవలం మూడు రూపాయలు, కిలో టమాటా రూపాయిన్నరకు పడిపోయింది. ఈ ధరలతో రైతు ఎలా బతకాలి?" అని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. గత కొన్ని వారాలుగా రైతులు తీవ్ర ఆవేదనతో గగ్గోలు పెడుతున్నా, ప్రభుత్వం కనీసం కనికరం చూపడం లేదని దుయ్యబట్టారు. ప్రజలు, రైతులు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోలేని ప్రభుత్వం ఉండి ఏం లాభమని ఆయన నిలదీశారు.క్వింటా ఉల్లిని రూ. 1,200కు కొనుగోలు చేస్తామన్న ప్రభుత్వ ప్రకటనలు కేవలం నామమాత్రంగానే మిగిలిపోయాయని జగన్ ఆరోపించారు. కర్నూలు మార్కెట్‌లో తూతూమంత్రంగా వేలం నిర్వహించి, కొనేవారు లేరనే అభిప్రాయాన్ని కలిగించే ప్రయత్నం చేశారని విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధర దక్కడం లేదని, కానీ అదే ఉల్లిపాయలు ఆన్‌లైన్ స్టోర్లలో కిలో రూ. 29 నుంచి రూ. 32 వరకు, రైతు బజార్లలో రూ. 25కు అమ్ముతున్నారని ఆయన గుర్తుచేశారు. రైతులకు, రిటైల్ ధరలకు మధ్య ఇంత వ్యత్యాసం ఉండటానికి ప్రభుత్వ వైఫల్యమే కారణమని అన్నారు.ఉల్లితో పాటు టమాటా రైతుల పరిస్థితి కూడా దయనీయంగా ఉందని, కొనేవారు లేక పంటను రోడ్ల పక్కన పారబోస్తున్నారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని, రైతుల నుంచి పంటలను కొనుగోలు చేసి వారికి అండగా నిలవాలని, మానవత్వం చాటుకోవాలని డిమాండ్ చేశారు.

# డ్రగ్స్ కేసుల్లో చిక్కుకున్న 16,000 మంది విదేశీయుల బహిష్కరణ

నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) సమర్పించిన నివేదిక ఆధారంగా ఈ భారీ బహిష్కరణ ప్రక్రియకు కేంద్రం శ్రీకారం చుట్టింది. ఇటీవలి కాలంలో మాదకద్రవ్యాల నియంత్రణకు సంబంధించి చేపట్టిన అతిపెద్ద చర్యల్లో ఇది ఒకటిగా నిలవనుంది. డ్రగ్స్ స్మగ్లింగ్ నుంచి రవాణా వరకు వివిధ రకాల నేరారోపణలు ఎదుర్కొంటున్న విదేశీయులను గుర్తించి, వారి జాబితాను ఎన్‌సీబీ సిద్ధం చేసింది.

ఈ జాబితాను ఇప్పటికే హోం మంత్రిత్వ శాఖతో పాటు సంబంధిత ఏజెన్సీలకు అందజేసినట్లు సమాచారం. బహిష్కరణకు గురికానున్న వారిలో బంగ్లాదేశ్, ఫిలిప్పీన్స్, మయన్మార్, మలేషియా, ఘనా, నైజీరియా వంటి దేశాలకు చెందిన వారు ఉన్నారు. ప్రస్తుతం వీరంతా దేశంలోని పలు రాష్ట్రాల్లో ఉన్న డిటెన్షన్ కేంద్రాల్లో అదుపులో ఉన్నారు. కొత్తగా అమల్లోకి వచ్చిన వలస చట్టంలోని నిబంధనల ప్రకారం వీరిని వారి సొంత దేశాలకు పంపించే ప్రక్రియను చేపట్టనున్నారు.

# తదుపరి దర్యాప్తుకు మేం రెడీ

మంగళవారం ఈ కేసుకు సంబంధించిన విచారణ సర్వోన్నత న్యాయస్థానం ముందుకు వచ్చింది. సీబీఐ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్.వి. రాజు వాదనలు వినిపించారు. ఈ కేసులో దర్యాప్తును మరింత కొనసాగించాలని పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా కోరారు. దీనిపై స్పందించిన సీబీఐ, కోర్టు ఆదేశాలు జారీ చేస్తే తాము విచారణ కొనసాగింపునకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేసింది. 2019లో జరిగిన వివేకానందరెడ్డి హత్యోదంతం అప్పట్లో తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ కేసు దర్యాప్తులో జాప్యం జరుగుతోందని, పూర్తిస్థాయిలో న్యాయం జరగలేదని పిటిషనర్లు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.సీబీఐ తన సన్నద్ధతను స్పష్టం చేయడంతో, ఇప్పుడు అందరి దృష్టి సుప్రీంకోర్టు తీర్పుపైనే నిలిచింది. దర్యాప్తు కొనసాగింపునకు న్యాయస్థానం గ్రీన్ సిగ్నల్ ఇస్తుందా లేదా అనే విషయంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈ కేసులో కోర్టు వెలువరించబోయే తీర్పు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశంగా మారే అవకాశం ఉంది.

# బెట్టింగ్ యాప్ కేసులో యువరాజ్, సోనూ సూద్‌లకు ఈడీ సమన్లు

ఢిల్లీ **సెప్టెంబర్ 16, (రిపబ్లిక్ న్యూస్)**

అక్రమ బెట్టింగ్ యాప్ '1%ఇదీవ్%'కు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తును వేగవంతం చేసింది. ఈ కేసులో ఇప్పటికే పలువురు సినీ, క్రీడా ప్రముఖులను ప్రశ్నించిన అధికారులు.. తాజాగా మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్ప, ప్రముఖ నటుడు సోనూ సూద్‌లకు సమన్లు జారీ చేశారు. ఈ నెలలోనే వారిని విచారించేందుకు ఈడీ సిద్ధమైంది.

ఈడీ వర్గాల సమాచారం ప్రకారం, ఈ నెల 22న రాబిన్ ఉతప్ప, 23న యువరాజ్ సింగ్, 24న సోనూ సూద్ విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ బెట్టింగ్ యాప్‌ను ప్రచారం చేసినందుకు గాను వారి ఆర్థిక లావాదేవీలు, ఒప్పందాలపై అధికారులు ఆరా తీయనున్నారు. కాగా, ఈ కేసులో భాగంగా బెంగాలీ నటుడు అంకుశ్ హజ్రా, మాజీ ఎంపీ మిమీ చక్రవర్తి మంగళవారం తమ పత్రాలను ఈడీ అధికారులకు సమర్పించారు.ఈ విషయంపై వారి తరపు న్యాయవాది శశి కౌశిక్ మాట్లాడుతూ, "వారు సమర్పించినవి సాధారణ పత్రాలు మాత్రమే. అందులో ముఖ్యమైనవి ఏమీ లేవు. విచారణలో భాగంగా అధికారులు వారి కాంటాక్టులను ధృవీకరించుకుంటున్నారు. ఇది కేవలం దర్యాప్తులో ఒక సాధారణ ప్రక్రియ మాత్రమే" అని వివరించారు. 1%ఇదీవ్% బెట్టింగ్ యాప్ కార్యకలాపాల్లో భారీగా మనీ లాండరింగ్ జరిగినట్లు ఈడీ ఆరోపణలు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. ఈ యాప్‌కు ప్రచారకర్తలుగా వ్యవహరించిన ప్రముఖులపై దృష్టి సారించింది. గతంలో భారత మాజీ క్రికెటర్లు శిఖర్ ధావన్, సురేశ్ రైనాలను కూడా ఈడీ అధికారులు గంటల తరబడి ప్రశ్నించారు. సైప్రస్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ సంస్థపై ఇప్పటికే యూకే, అమెరికా, రష్యా, స్పెయిన్, ఫ్రాన్స్ వంటి దేశాల్లో ఆర్థిక అవకతవకల ఆరోపణలతో నిషేధం అమల్లో ఉంది. గతేడాది సంచలనం సృష్టించిన 'మహాదేవ్ సట్టా యాప్' కుంభకోణం తరహాలోనే ఈ కేసులో కూడా పలువురు సెలబ్రిటీల ప్రమేయం బయటపడటం గమనార్హం.

# సాంప్రదాయ యుద్ధాలకు కాలం చెల్లింది కొత్త సవాళ్లకు సిద్ధంగా ఉండండి

**: సైన్యానికి రాజ్‌నాథ్ సింగ్ పిలుపు**

ఢిల్లీ **సెప్టెంబర్ 16, (రిపబ్లిక్ న్యూస్)**

సాంప్రదాయ యుద్ధ పద్ధతులకు కాలం చెల్లాయని, ఇకపై దేశం ఎదుర్కోబోయేది సమాచార, సైద్ధాంతిక, పర్యావరణ, జీవ సంబంధిత యుద్ధాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఈ సరికొత్త సవాళ్లను ఎదుర్కొనేందుకు సాయుధ దళాలు సర్వసన్నద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం కోల్‌కతాలో జరిగిన కంబైన్డ్ కమాండర్స్ కాన్ఫరెన్స్ 2025లో ఆయన ప్రసంగించారు.ప్రస్తుత కాలంలో యుద్ధాలు ఎప్పుడు, ఎలా మొదలవుతాయో ఊహించడం చాలా కష్టమని రాజ్‌నాథ్ అన్నారు. "యుద్ధం రెండు నెలలు జరగొచ్చు, ఏడాది లేదా ఐదేళ్లయినా కొనసాగవచ్చు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు మన సైనిక సామర్థ్యం సరిపడా ఉండేలా చూసుకోవాలి" అని ఆయన సూచించారు. ప్రపంచవ్యాప్తంగా మారుతున్న సంఘర్షణల నేపథ్యంలో, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకున్న సైన్యం యొక్క ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు.ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికత అయిన 'సుదర్శన చక్ర' వ్యూహాన్ని నిర్మించేందుకు కమాండర్లు చొరవ తీసుకోవాలని రాజ్‌నాథ్ కోరారు. ఈ లక్ష్యాన్ని సాకారం చేసేందుకు వాస్తవిక కార్యాచరణ ప్రణాళికను రూపొందించేందుకు ఇప్పటికే ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాబోయే ఐదేళ్లకు మధ్యకాలిక, పదేళ్లకు దీర్ఘకాలిక ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన 'జై' (జాయింట్‌నెస్, ఆత్మనిర్భరత, ఇన్నోవేషన్) మంత్రం ప్రాముఖ్యతను ఆయన పునరుద్ఘాటించారు.ఆత్మనిర్భరత అనేది కేవలం నినాదం కాదని, అది మన దేశ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తికి అత్యంత కీలకమైన అవసరమని ఆయన పేర్కొన్నారు. 'ఆపరేషన్ సిందూర్' విజయం మన బలం, వ్యూహం, స్వావలంబనకు నిదర్శనమని కొనియాడారు. రక్షణ రంగంలో భవిష్యత్ సాంకేతిక పరిజ్ఞానాల అభివృద్ధి కోసం ప్రైవేటు పరిశ్రమలు, విద్యాసంస్థలతో మరింత లోతైన భాగస్వామ్యం అవసరమని ఉద్ఘాటించారు.

# స్త్రీ శక్తి పథకం పై రివ్యూ సమావేశం నిర్వహించిన జోనల్ చైర్మన్ పూల నాగరాజు

**కర్నూల్లో ప్రతినిధి సెప్టెంబర్ 15 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలలో ప్రతిష్టాత్మకమైన స్త్రీ శక్తి పథకం అమలు చేసి 30 రోజులు పూర్తయిన సందర్భంగా కర్నూలు పార్లమెంటరీ సభ్యులు బస్తిపాటి నాగరాజు కలిసి ఏపీఎస్ఆర్టీసీ కడప జోనల్ చైర్మన్ పూల నాగరాజు గారు కర్నూలు బస్ స్టేషన్ నందు రివ్యూ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో మహిళలకు ఉచిత ప్రయాణం అమలైన నేపథ్యంలో తీసుకున్న చర్యల గురించి, బస్సుల కండిషన్ గురించి, ప్రయాణికులకు కల్పిస్తున్న మౌలిక వసతుల గురించి ఆర్టీసీ అధికారులను ఆరా తీశారు. ఈ సందర్భంగా పూల నాగరాజు కర్నూలు జిల్లా నందు ఏడు నియోజకవర్గాలలోని బస్ స్టేషన్లకు ఎం.పి నిధుల ద్వారా %=.ూా% ప్లాంట్లు మంజూరు చేయించినట్లు



తెలిపారు. అనంతరం ఉచిత ప్రయాణం పట్ల మహిళల అభిప్రాయాలను జోనల్ చైర్మన్ పూల నాగరాజు స్వయంగా అడిగి తెలుసుకోవడం జరిగినది. పేద, ధనిక తేడా లేకుండా కూటమి ప్రభుత్వం మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించడం ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధికి ఎంతో



సహాయ పడుతోందని, మహిళా స్వయం సమృద్ధి దోహదపడుతోందని సంతోషాన్ని వ్యక్తపరుస్తూ మహిళలందరూ ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీనివాసులు గారు, డిపో మేనేజర్ సుధారాణి బస్ స్టేషన్ మేనేజర్లు, కంట్రోలర్లు మరియు ఇతర ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# కడివెల్ల లో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 16, (రిపబ్లిక్ న్యూస్):**
కడివెళ్ల గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా పత్తి, వేరుశనగ పంటలను ఏవో శివ శంకర్ సందర్శించారు. పత్తి పంట వేసిన రైతులతో ఏవో మాట్లాడుతూ ప్రత్తి పంట ముంపుకు గురైనప్పుడు పిందెలు, కాయలు రాలిపోవడం, ఆకులు ఎర్రబాడటం పడిపోవడం జరుగుతుంది. నీటి ముంపుకు గురైనప్పుడు పంటచేలలో ఉన్న నీటిని తీసివేయడంతో పాటు ఎండగా ఉన్న



సమయంలో పొటాషియం నైట్రేట్ 5 గ్రాములు ఒక లీటర్ నీటికి లేదా 19 గ్రాములు యూరియా లీటర్ నీటికి కలుపుకొని వారం రోజుల వ్యవధిలో మార్చి మార్చి పిచికారి చేసుకోవాలి. తర్వాత ఎకరాకు 30 కిలోల యూరియా 20 కిలోల పొటాషియం పైపాటగా వేసుకోవాలి తర్వాత అంతర సేద్యం చేసుకోవాలి. దీనివల్ల పొలం త్వరగా ఆరడంతో పాటు వేరు వ్యవస్థకు ఆక్సిజన్ లభ్యం అవుతుంది ఇటువంటి వాతావరణం పరిస్థితుల్లో వేరుకుళ్ళు తెగులు కాయ కుళ్ళు తెగులు ఎక్కువగా ఆశించి పంటలకు నష్టాన్ని కలగజేస్తాయి. కనుక వేరుకుళ్ళు తెగులు నివారణకు పొలంలో నీరు తీసిన తర్వాత మూడు గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ 1 లీటర్ నీటి కలిపి తెగులు సోకిన పాదుల చుట్టూ వేరు తడిచేలా పోయాలి, కాయ కుళ్ళు తెగులు నివారణకు ఒక లీటర్ నీటికి 100 గ్రాముల. స్ట్రెప్టోసైక్లిన్ మరియు 3 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ కలిపి 2 నుంచి 3 సార్లు పిచికారి చేసుకోవచ్చని రైతులతో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విఏఏ హనుమేష్, ఏఈఓ వినోద్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

## - విద్యార్థి సంఘాల నాయకులు జిల్లా డీఈవోకు వినతిపత్రం

**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 16, (రిపబ్లిక్ న్యూస్):**
ఎమ్మిగనూరు ప్రైవేట్ పాఠశాలలు దోపిడిని అరికట్టాలని అదేవిధంగా పాఠశాలకు వత్తాసు పలుకుతున్న ఎంఈఓ ను సస్పెండ్ చేయాలని జిల్లా డీఈవో కి ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు ఉదయ్, శేఖర్,ఆఫ్రిద్, ఖాజా,రఘునాథ్ మాట్లాడుతూ ప్రైవేట్



పాఠశాలలు శ్రీరామ పాఠశాల, శారద విద్యానికేతన్,ముబారక్ పాఠశాల,నలంద విద్యాసంస్థలు,సరస్వతి విద్యానికేతన్, లిటిల్ ఫ్లవర్ ఈ పాఠశాలలే కాకుండా ఇంకా కొన్ని పాఠశాలలో 20, సంవత్సరాల నుండి యాజమాన్యాలు నడుపుతున్న ఇప్పటికీ చాలా పాఠశాలలు సరైన మౌలిక వసతులు లేకపోవడం బాధాకరమని నిన్నటి రోజున కర్నూల్లో ఉన్నటువంటి కీర్తి పాఠశాలలో బిల్డింగ్ ఫిట్నెస్ లేక గోడకూలి ఒక విద్యార్థి మరణించడం మరియు పదిమంది విద్యార్థులకు తీవ్ర గాయాలు కావడం జరిగింది. ఇవన్నీటికి అధికారులే వారి లంచాల కోసం కక్కుర్తి పడి సరైన పర్మిషన్లు లేకపోయినా ఉన్నట్టుగా అధికారులు సృష్టించి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ప్రైవేట్ పాఠశాలల ఇన్ని సంవత్సరాలు గడుస్తున్నా వాళ్లు ఎందుకు సరైన వసతులు ఏర్పాటు చేసుకోలేకపోతున్నారు పాఠశాల యాజమాన్యాల తప్పు లేదంటే వీటిని సమర్థించే ఎంఈఓ తప్పని వారు ప్రశ్నించారు. అదేవిధంగా విద్యార్థులకు ఏమి జరిగినా పర్వాలేదు మాకు మాత్రం వేలకు లక్షలు డబ్బులు కావాలని పాఠశాలల యాజమాన్యాలు ఇంత దారుణానికి ఒడి కడుతున్నారని వారు బాధను వ్యక్తం చేశారు. విద్యార్థి సంఘాలుగా మరిన్ని ఉద్యమాలు చేస్తామన్నారు.

# 17 మెడికల్ కాలేజీలు తెచ్చిన ఘనత జగన్ దే

## - వైసీపీ జిల్లా అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి

**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 16,( రిపబ్లిక్ న్యూస్):**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి అధ్యక్షతన ఆదోని దగ్గర మెడికల్ కాలేజీని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్, కోడుమూరు ఇంచార్జ్ ఆదిమూలపు సతీష్, పార్టీ పార్లమెంటు రాష్ట్ర కార్యదర్శి కే జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్, మహిళ రాష్ట్ర కార్యదర్శి శశికళ, జిల్లా యువజన విభాగ అధ్యక్షులు ఎద్దుల శివారెడ్డి, పరిశీలించారు
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక ఆదేశాల మేరకు రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి అధ్యక్షతన ఎమ్మిగనూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదోని దగ్గర ఉన్న మెడికల్ కాలేజ్ దగ్గరకు సందర్శించడానికి బయలుదేరి వెళ్లారు.
ఎస్వీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఒకేసారి 17 మెడికల్ కాలేజీలు ఆంధ్ర రాష్ట్రానికి తెచ్చిన ఘనత వైయస్



జగన్మోహన్ రెడ్డి ది, ఇప్పటికే ఐదు మెడికల్ కాలేజీలు పూర్తిగా అయినవని మిగిలిన కాలేజీలు దాదాపు పూర్తిగా కావస్తున్నాయని ఆదోని మెడికల్ కాలేజ్ కు 400 కోట్లతో ఏర్పాటు చేశారని ఇప్పటికే 102 కోట్లు మెడికల్ కాలేజ్ కు ఖర్చుపెట్టారని, ఈ కాలేజీలు సంవత్సరానికి 150 సీట్లు ప్రకారం ఐదు సంవత్సరాలకి 750 మంది విద్యార్థులు ఇక్కడ చదవచ్చు అని,ఈ ఆదోని మెడికల్ కాలేజ్ పూర్తి ఏర్పాటయితే ఐదు నియోజకవర్గాల ప్రజలకు ఇక్కడ వైద్యం అందుతుందని ఉద్దేశంతో ఇక్కడ మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేశారని,అలాంటి కాలేజీని ఈ కూటమి ప్రభుత్వం పశువులు దొడ్డిగా మార్చారని, ఇలాంటి



కాలేజీలను ప్రైవేటీకరణ చేసి పేదల ప్రజలకు విద్య వైద్యం దూరం చేయాలనే దురుద్యోషంతో కూటమి ప్రభుత్వం చూస్తుందని, ఈ కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ జీవోను రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కాలేజీలు కట్టించి విద్య వైద్యం పేదలకు అందించాలని లేకపోతే మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ప్రైవేటీకరణ రద్దుచేసి ప్రభుత్వము ద్వారా పేద విద్యార్థులకు విద్య వైద్యం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా, నియోజకవర్గ మండల పట్టణ వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కౌన్సిలర్లు సర్పంచులు, వార్డ్ ఇన్చార్జిలు, ఎంపిటిసిలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకున్న సీఐ చంద్రహాస్





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 16)** ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ నేరముల నిమిత్తం దాడులు చేయగా రాబడిన నమ్మకమైన సమాచారం మేరకు ఒక వాహనంలో గాంజా సరఫరా జరుగుతుంది అన్న సమాచారం మేరకు పంచలింగాల చెక్పోస్ట్ వద్ద వాహన%శీ% తనిఖీ నిర్వహించగా అక్కడ ఒక బొలెరో వాహనంలో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా ఉండగా వారిని నిలుపుదల చేసి వాహనాన్ని తనిఖీ చేయగా గాంజాయి ప్యాకెట్లు దొరికినవి సుమారు ఒక్కొక్కగా ప్యాకెట్ 10 గ్రాముల చొప్పున సుమారు 440 గ్రాముల డ్రై గంజాయి. పట్టుబడినది తదుపరి సదరు వ్యక్తులను పరిశీలించగా గతంలో పాత నేరస్తుడైన ఈడిగ శ్రీనివాసులు గౌడ్ తండ్రి రమణ (ఆర్వో) టీచర్స్ కాలనీ కర్నూలు గా గుర్తించడమైనది. తదుపరి మరో వ్యక్తిని పరిశీలించగా అతని పేరు బండ శ్రీకాంత్ తండ్రి రమేష్ (ఆర్వో) చైతన్య నగర్ కర్నూలు వీరి ఇద్దరి వద్ద 440 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని సదరు ఉపయోగించే బొలెరో వాహనాన్ని సీజ్ చేయడం జరిగినది సదరు ముద్దాయిల పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం అయినది ఈ దాడులలో ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చంద్రహాస్ సబ్ ఇన్స్పెక్టర్ దుర్గా నవీన్ బాబు సిబ్బంది రంగయ్య చంద్రపాల్, రామలింగయ్య మరియు సుదర్శన్ రాజు పాల్గొన్నారు.

# నూతన ఉద్యోగుస్తుల అభినందనలు

## -నాయి బ్రాహ్మణ స్టేట్ డైరెక్టర్ పాలకవీటి విజయకుమార్

**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 16, (రిపబ్లిక్ న్యూస్):**
బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు ఇండియన్ నరసయ్య ఆధ్వర్యంలో నూతన ఉద్యోగస్తుల అభినందన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి కర్నూలు జిల్లా నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పాలకవీటి విజయకుమార్ హాజరు కావడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఏ పి మెగా డీఎస్సీ 2025 లో ఉపాధ్యాయ, పోలీస్ శాఖలో ఉద్యోగాలు, ఎంబీబీఎస్, మీట్ పరీక్షలో అర్హత



సాధించిన మన నాయి బ్రాహ్మణ ఆణిముత్యాలకు డైరెక్టర్ చేతుల మీదుగా మరియు సంఘం అధ్యక్షులు , పెద్దలు శాలువా, పూల దండలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేయడం జరిగింది, అనంతరం డైరెక్టర్ ని శ్యాలువ, పూలదండలతో ఘనంగా సన్మానించడం జరిగింది, ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ దాదాపు 14 మంది ఉపాధ్యాయ ఉద్యోగాలు, కానిస్టేబుల్స్ ఉద్యోగాలు, మరియు నీట్లలో అర్హత పొందడం ఎంత సంతోషకరమైన విషయం అని మాట్లాడడం జరిగింది, ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ఇండియన్ నరసయ్య , అధ్యక్షులు టీచర్ నాగన్న , ఉపాధ్యక్షుడు టైలర్ గిడ్డయ్య, సెక్రెటరీ తేరుబజార్ ఎల్లప్ప, అకౌంటెంట్ ఫ్యాషన్ బాయ్స్ సాఫ్ శ్రీనివాసులు, కాంట్రాక్టర్ మద్దిలేటి, పూజారి లక్ష్మణ స్వామి, రాజన్న, బాలు మరియు పెద్దలు,యువకులు పాల్గొన్నారు.

# శ్రీ మఠం హుండీ ఆదాయం 3కోట్ల,50లక్షలు

## - మఠం మేనేజర్ ఎస్ కే శ్రీనివాసరావు



**మంత్రాలయం,సెప్టెంబర్, 16,( రిపబ్లిక్ న్యూస్:**
ప్రసిద్ధి పుణ్య క్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం హుండీ ఆదాయం 3,50,17,143 వచ్చినట్లు శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం మేనేజర్ ఎస్కె శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. 27 రోజులకు హుండి లెక్కింపును నిర్వహించారు భక్తులు కానుక రూపంలో సమర్పించిన హుండీ ఆదాయం కరెన్సీ 3,39,12,143, నాణెములు 11,05,000 బంగారం (138 గ్రాములు), వెండి 950 గ్రాములు వచ్చినట్లు మేనేజర్ తెలిపారు.

# రాకిబ్ కుటుంబాన్ని ఆదుకుంటాం: జిల్లా కలెక్టర్

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 16)**
కర్నూలు నగరంలోని కీర్తి పాఠశాల లో గోడ కూలి విద్యార్థి రాకిబ్ మృతి చెందడం జరిగిన నేపథ్యంలో బాధిత కుటుంబానికి జిల్లా కలెక్టర్ డా. అట్టాడ సిరి ఫోన్ చేసి పరామర్శించారు. జరిగిన సంఘటన చాలా బాధాకరమైనదనీ, దిగ్భ్రాంతికి గురిచేసిందని, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామనీ ఈ సందర్భంగా తెలిపారు. సంఘటన జరిగిన పాఠశాల పైన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ బాధితులకు ధైర్యం చెప్పారు.



కుటుంబానికి అండగా ఉంటామని, ఇంటి స్థలం కూడా మంజూరు చేయాల్సిందిగా ఆర్డీవో ను ఆదేశించారు. చేయూత ఇవ్వడమే కాకుండా భవిష్యత్తులో ఎంతవరకు చదువుకుంటే అంతవరకు పిల్లల్ని చదివించే బాధ్యత తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. బాధిత కుటుంబ సభ్యులు పిల్లవాడికి జరిగిన ప్రాణ నష్టం ఎవరికి జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరగా ఘటనలు పునరావృతం కాకుండా అన్ని చర్యలు చేపడతామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఇప్పటికే కేసు కు సంబంధించి ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేశారని, అలాగే జిల్లా విద్యాశాఖ అధికారిని తమ 2వ కుమారుడిని ఆ పాఠశాల లో చదివించలేమని వేరే పాఠశాల కు మార్చాలని అలాగే తమది నిరుపేద కుటుంబం దయచేసి తమకు న్యాయం చేయాలని బాధితులు కోరారు. ఈ నెల 19 వ తేదీ అమరావతి లో మెగా డీఎస్సి కి కార్యక్రమం అయిపోయిన వెంటనే బాధిత కుటుంబాని కలిసి న్యాయం జరిగేలా చేస్తాము. అని హామీ ఇచ్చారు అనంతరం ప్రమాదం జరిగిన పాఠశాల ప్రదేశాన్ని విద్యాశాఖ అధికారి సందర్శించడం జరిగింది. ప్రమాదానికి గల కారణాలను ఎంఇఓ ను అడిగి తెలుసుకోవడం జరిగింది. జిల్లాలో ఇలా పాతబడిన పాఠశాలలకు సంబంధించి ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలోని పాఠశాలలు అన్నిటిని కూడా పర్యవేక్షించడం జరుగుతుంది. పాతబడిన స్కూల్స్ పై కఠిన చర్యలు తీసుకుంటాం. కర్నూల్ విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ తెలియజేశారు

# బదిలీ అవుతున్నమండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏం శ్రీనివాసులకు ఘనంగా వీడ్కోలు







**ఓర్వకల్లు ప్రతినిధి, సెప్టెంబర్ 16, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** మంగళవారం నాడు,మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేస్తూ డివిజనల్ అభివృద్ధి అధికారిగా పదోన్నతి పై నంద్యాల జిల్లాకు బదిలీ అయినటువంటి ఏం శ్రీనివాసులు కి మంగళవారం గ్రామ పంచాయతీ సర్పంచ్లు ఎంపీటీసీ సభ్యులు, టిడిపి కార్యకర్తలు వైసిపి కార్యకర్తలు గ్రామ పెద్దలు పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది అందరూ ఘనంగా వీడ్కోలు పలకడం జరిగినది, ఓర్వకల్లు పరిపాల నాధికారి వారికి తాత్కా లికంగా ఎంపీడీవో బాధితులు అప్పగించడం జరిగింది ,ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రాజెక్ట్ డైరెక్టర్, డ్వామా మండల ప్రత్యేక అధికారి రమణయ్య పాల్గొన్నడం జరిగినది. ఈ కార్యక్రమం గురించి ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు టిడిపి కార్యకర్తలు మాట్లాడుతూ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి గ్రామాలలో పర్యటించి గ్రామ సమస్యలను పరిష్కారం చేయుటలో ఆయన చూపిన చొరవ అభినందనీయమని, గ్రామాల సందర్శనలో ఎవరైనా ప్రజలు వారు ఎదుర్కొనుచున్న సమస్య తెలియజేసిన వెంటనే ప్రజా ప్రతినిధులు మరియు సంభంధిత అధికారులతో మాట్లాడి సమస్య అతి త్వరగా పరిష్కారం అయ్యేటట్లు చర్యలు తీసుకునే వారిని, అలాగే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద లక్ష్యసాధన పూర్తి చేయుటకు ప్రతిరోజు ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి వారి దినసరి వేతనమును పెంచుకొనుటకు ఏ విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలి అనేదానిపై వారికి స్పష్టమైన అవగాహన కల్పించే వారిని, మండల పరిధిలో వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని ప్రభుత్వ పథకాలను అమలు చేయుటలో కృషి చేసే వారని, గ్రామాలలో ఎటువంటి సమస్యలు లేకుండా పార్టీ రహితంగా అందరినీ కలుపుకొని వెళ్లేవాడని గ్రామాల అభివృద్ధికి ఎంతో ఆసక్తి చెప్పేవారని పలువురు ప్రశంసించడం జరిగినది,ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కేతిప్పన్న ,జెడ్పిటిసి సభ్యులు వైసిపి ఎంపీపీ,రంగనాథ్ గౌడ్ , టిడిపి మండల కన్వీన గోవింద్ రెడ్డి నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి గుట్టపాడు మోహన్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పంచాయతీ కార్యదర్శులు గ్రామ సచివాలయ సిబ్బంది కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది

# రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు మాంటిస్సోరి విద్యార్థిని ఎంపిక



**కర్నూలు ప్రతినిధి సెప్టెంబర్ 16 (రిపబ్లిక్ న్యూస్)**
అక్టోబరు 8 నుంచి విశాఖపట్నంలో జరిగే రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు కర్నూలు నగరంలోని ఏ.క్యాంపులో ఉన్న మాంటిస్సోరి పాఠశాల విద్యార్థిని పూజిత ఎంపికైందని పాఠశాల కరస్పాండెంట్ కెఎస్వీ రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాల ఆవరణలో అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పూజితను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ ఏకాగ్రతను పెంపొందించుకుని పూజిత రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.




# జిల్లా అభివృద్ధి లక్ష్యంగా కలిసి పని చేద్దాం



## ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ : ప్రజలకు చేరువగా మెరుగైన పాలన అందించాలి - జడ్పీ చైర్మన్ శ్రీమతి బోయ గిరిజమ్మ

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం -జి ల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ :జడ్పీ సాధారణ సర్వ సభ్య సమావేశం లో వెల్లడి

**అనంతపురం జెడ్పీ ,సెప్టెంబర్ 16,(రిపబ్లిక్ న్యూస్):** జిల్లా అభివృద్ధి లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేద్దామని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ కోరారు. మంగళవారం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ భవనంలో 14వ జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జడ్పీ అధ్యక్షులు బోయ గిరిజమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, శ్రీ సత్య సాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ , జడ్పిటిసిలు ఎంపీపీలు తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి ముందుగా గత సమావేశంలో జరిగిన సమస్యల పరిష్కారాలు అలాగే అభివృద్ధి ,ప్రగతి అంశాలపై సభ్యుల సమక్షంలో చర్చించారు.

### రాజకీయాలకు అతీతంగా సంక్షేమ ఫలాలను అర్హులకు అందే విధంగా అధికారులు కృషి

ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జడ్పీ సమావేశాలు ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా ఉండాలని సూచించారు. అలాగే రాజకీయాలకు అతీతంగా సంక్షేమ ఫలాలను అర్హులకు అందే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లా అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అమలవుతున్న ప్రభుత్వ వివిధ పథకాలలో సత్ఫలితాలు సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమిష్టి కృషితో జిల్లా అభివృద్ధి లక్ష్యంగా కలిసి పని చేద్దామని ఎంపీ పేర్కొన్నారు.

### ప్రజా పంపిణీ వ్యవస్థ, మౌలిక వసతులు

జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ ప్రజలకు చేరుగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సంబంధిత శాఖ అధికారులు ప్రజలకు సేవలు






అందించాలన్నారు. ముఖ్యంగా వ్యవసాయం, నీటిపారుదల, విద్యా ,వైద్యం ఇల్లా నిర్మాణాల పనులు, ప్రజా పంపిణీ వ్యవస్థ, మౌలిక వసతుల కల్పన ఉపాధి హామీ పనుల కల్పన తదితర అంశాలపై సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక దృష్టిని సారించి జిల్లా అభివృద్ధి కి తోడ్పాటు అందించాలన్నారు. జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అలాగే ప్రజా సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.అంతకుముందు సర్వసభ్య సమావేశంలో రొద్దం జెడ్పిటిసి సభ్యులు పద్మ మాట్లాడుతూ జడ్పిటిసి లకు మూడు సంవత్సరాలుగా గౌరవ వేతనం అందులోని కారణంగా దీనిపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. దీనిపై జడ్పీ సీఈఓ స్పందిస్తూ ఈ విషయమై నివేదించినట్లు సమాధానం తెలిపారు. అనంతరం జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ విద్యాశాఖ వారిని తమ శాఖలో జరిగిన పురోగతిని వివరించమని కోరగా విద్యాశాఖ అధికారి డొక్కా సీతమ్మ పథకం గురించి పురోగతిని వివరించారు.

### కొన్ని పాఠశాలల్లో ప్రోటోకాల్ పాటించడంలేదు

అనంతపురం జడ్పిటిసి చంద్రకుమార్ మాట్లాడుతూ ఈసారి జరిగిన స్వాతంత్ర దినోత్సవం లో కొన్ని పాఠశాలల్లో ప్రోటోకాల్ పాటించకుండా జాతీయ పతాకాన్ని బయట వ్యక్తులు వచ్చి ఎగరవేయడాన్ని తీవ్రంగా ఖండించారు. దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై ఎంపీ మరియు జడ్పీ చైర్మన్ స్పందిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు ప్రోటోకాల్ ను కచ్చితంగా అధికారులు అమలు చేయాలని జాయింట్ కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా జరిగిన విషయంపై పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని భవిష్యత్తులో ఇలాంటివి పునరావతం కాకుండా చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ బదులు జవాబు ఇచ్చారు.

బుక్కరాయసముద్రం జడ్పిటిసి నీలం భాస్కర్ మాట్లాడుతూ తల్లికి వందనం పథకం అనంతపురం జిల్లాలో అర్హుల వివరాలు అలాగే ఎంతమంది లబ్ధి పొందాల్సి ఉన్నదన్న సమాచారం తెలపాలని అధికారులను ప్రశ్నించారు. ఆన్లైన్ సమస్యలు ఉన్నవాటిని వెంటనే పరిష్కరించాలని కోరారు. కంబదూరు జడ్పిటిసి నాగరాజు మాట్లాడుతూ ఆర్డిటి సమస్య గురించి ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలు మంత్రులు ప్రజాప్రతినిధులు ఈ ప్రభుత్వంలో ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారు ప్రభుత్వం తరఫున ఒత్తిడి తేవలసిందిగా సభాముఖంగా కోరారు. అందుకు సమాధానంగా ఎంపీ స్పందిస్తూ జిల్లాలోని మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులందరూ కూడా మంత్రులను, కేంద్ర ప్రభుత్వంలోని మంత్రులను కలిసి ఇదివరకే ఆర్డిటి విషయాన్ని వివరించడం జరిగిందని అలాగే గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఆర్ డి టి సంస్థ కొనసాగేలా ప్రయత్నాలు జరుగుతున్నాయని సమాధానం ఇచ్చారు.

### బడుగు వర్గాల విద్యార్థులకు మేలు జరిగే విధంగా చర్యలు

గుమ్మగట్ట ఎంపీపీ భవాని మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో మూడు లక్షల ఎకరాల వరకు వరి సాగు ఉన్నదని దాదాపుగా ఎరువు కొరతలేకుండా అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. అలాగే అనంతపురం జిల్లాలో మంజూరు అయిన ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి చేసి పేద బలహీన, బడుగు వర్గల విద్యార్థులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం బుక్కరాయసముద్రం జడ్పిటిసి నీలం భాస్కర్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు లబ్ధి చేకూరి విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు బదులుగా ఎంపీ గారు మాట్లాడుతూ రాష్ట్రం యొక్క ఆర్థిక పరిస్థితి ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోందనిఒక్కొక్కటిగా ఒకవైపు సంక్షేమ పథకాలు మరోవైపుఅభివృద్ధి పనులు సమానంగా అమలు అయ్యేలాగా ప్రభుత్వ%శీ% పనిచేస్తున్నట్లు ఎంపీ తెలిపారు.తప్పకుండా సమస్యని పరిష్కారం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గుమ్మగట్ట ఎంపీపీ భవాని మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులకు పలు శాఖల అధికారులు గౌరవించడం లేదని ముఖ్యంగా విద్యాశాఖకు సంబంధించి అసంతృప్తిగా ఉన్నట్లు పేర్కొన్నారు. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రవేశాలలో చాలా నిర్లక్ష్యం ఉన్నదని అర్హులైన కుటుంబాల్లోనే పిల్లలకు పాఠశాలలో ప్రవేశం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై జిల్లా జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ విద్యార్థుల విద్యా బోధన విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సంబంధిత శాఖ అధికారుల సమన్వయంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

### తీర్మానాలు....

### ఆర్డిటికీ విదేశీ నిధులు రాకుండా సంస్థను రద్దు చేసే విధంగా

అనంతరం జిల్లాలో ఆర్టిటి సంస్థ గత 30 సంవత్సరాలుగా నిస్వార్థంగా పేద ప్రజలకు విద్యా మరియు వైద్య సేవలు అందిస్తున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం ఆర్డిటికీ విదేశీ నిధులు రాకుండా సంస్థను రద్దు చేసే విధంగా తీసుకున్న నిర్ణయం పట్ల సర్వసభ్య సమావేశంలో రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులు జడ్పిటిసి సభ్యులు సంయుక్తంగా ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఆర్ డి టి కి తిరిగి నిధులు మునుపటిలాగా అందే విధంగా ఆమోదించి తీర్మానించారు. అలాగే అనంతరం జిల్లాలో మంజూరైన ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణంలోనూ పూర్తిచేసి పేద బలహీన బడుగు వర్గాల విద్యార్థులకు లబ్ధి చేకూర్చుటకు చర్చించి ఈ అంశంను కూడా తీర్మానించి ఆమోదించారు.

ఈ సమావేశంలో జడ్పీ సీఈవో శివశంకర్ డిప్యూటీ సీఈఓ వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి పరుశ రామ్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

**బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 16,( రిపబ్లిక్ న్యూస్) :-** బండి ఆత్మకూరు మండలం, సంత జుటూరు గ్రామంలో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆర్.ఎం.పి పరశ రామ్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఎలాంటి అర్హతలు లేకున్నా కార్పొరేట్ వైద్యం తరహాలో క్లినిక్, మెడికల్ స్టోర్,ల్యాబ్ ను నడుపుతూ ప్రజల ప్రాణాలకు ముప్పు తెస్తున్నారని అలాంటి ఆర్.ఎం.పి పై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఇందులో భాగంగా మంగళవారం ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పూల వెంకటసుబ్బన్న ఆధ్వర్యంలో విలేకరులతో మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా ఆర్ఎంపీల అక్రమాలను అరికట్టాలన్నారు. ఈనెల 10వ తారీఖున అడ్డాకుల శ్రీనివాసులు ఆరోగ్యం బాగాలేక సంత జుటూరు లోని ఆర్ఎంపి పరశురాం వైద్యుని దగ్గరికి వెళ్లడం జరిగిందన్నారు. అయితే ఆర్ఎంపి వైద్యుడు అధిక మోతాదులో స్టెరాయిడ్స్ ఇంజక్షన్ చేసి తగ్గుతుందని చెప్పి పంపించారు అన్నారు. కానీ ఆయన స్టెరాయిడ్స్ అధిక మోతాదులు ఇవ్వడం వల్ల అది వికటించి, వాంతులు, విరోచనాలు, కాళ్లు ,చేతులు, బిగుసుకు పోయి మార్గమధ్యలో అస్వస్థతకు




గురయ్యాడనీ ఆవేదన వ్యక్తం చేశారు. అవగాహన రాహిత్యంతో అధిక మోతాదులో స్టెరాయిడ్స్ ఇచ్చి అనారోగ్యానికి గురైన వ్యక్తిని మరింత ప్రమాదంలోకి నెట్టాడని మండిపడ్డారు. ఈ క్రమంలో బాధితుడు అడ్డాకుల శ్రీనివాసులు గత వారం రోజుల నుంచి నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని చెప్పారు. విచ్చలవిడిగా పెరిగిపోతున్న క్లినిక్కులు, అనుబంధం మెడికల్ స్టోర్లు, ల్యాబ్లను నియంత్రించాల్సిన జిల్లా ఉన్నతాధికారులకు అవేమీ పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ప్రాథమిక చికిత్స మాత్రమే చేయాల్సిన ఆర్ఎంపిలు ఎంబిబిఎస్, ఎండి వంటి స్పెషలిస్ట్ డాక్టర్ల తరహాలో ఊహించుకుని యాంటీబయాటిక్, డైక్లో, స్టెరాయిడ్స్, ఫ్లూయిడ్స్ ఎక్కించడం వంటి హాసిలి వైద్యం అందిస్తూ ప్రజల ప్రాణాలకు ముప్పు చేస్తున్నారన్నారు. ఈ తరహా వైద్యంతో వేలకు వేలు వసూలు చేస్తూ ప్రజల రక్తాన్ని జలగల్ల పిలుస్తున్నారని ధ్వజమెత్తారు. వైద్యం పేరుతో ప్రజలను మోసం చేస్తున్న ఆర్.ఎం.పి.ల ఆగడాలను వెంటనే అరికట్టాలని లేకపోతే నిరసన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరిస్తున్నాం. ఇప్పటికైనా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ఆర్ఎంపి పరశురాం పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ నాయకులు అడ్డాకుల శివ, అడ్డాకుల చిన్న సుబ్బరాయుడు,సురేష్, అడ్డాకుల శ్రీనివాసులు, మద్దయ్య,రామదాసు,పుల్లయ్య ,దశత్రు,దూదేకుల అహ్మద్ ఉషిని తదితరులు పాల్గొన్నారు.

# గుత్తి పలు వార్డులలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ





**గుత్తి సెప్టెంబర్ 16 (రిపబ్లిక్ న్యూస్)**అనంతపురం జిల్లా గుత్తి మున్సిపాలిటీ పరిధిలో గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం అనంతపూర్ జిల్లా అధ్యక్షులు వెంకట శివ యాదవ్ గుత్తి మరియు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాలు మేరకు గుత్తి పట్టణం మున్సిపాలిటీ పరిధిలో 12’13 19 వార్డ్ లో స్మార్ట్ రేషన్ కార్డులను ఇంటింటా తిరిగి పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో హెచ్ఎం రసూల్ క్లస్టర్ ఇంచార్జ్ ఏపీ మోడల్ స్కూల్ చైర్మన్ పవన్ కుమార్ యాదవ్ జాఫర్ డీలర్ 13వ వార్డు రైటర్ రామకృష్ణ రాయల్ రామంజిగుత్తి కె బి రామకృష్ణ మాబు సాహెబ్ ఎమ్ లక్ష్మి కల్యాణి బిమలింగా ఎస్ సురేష్ బాబు మెడికల్ సురేంద్ర మద్దిలేటి ఎమ్ రంగనాయకులు పిట్ల రామాంజనేయులు అలాగే సచివాలయం సిబ్బంది కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది...

# ఈ నెలాఖరులోపు పంట నమోదు పూర్తి చేయాలి - ఏవో పవన్ కుమార్

**బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 16,( రిపబ్లిక్ న్యూస్):-** రైతులు సాగుచేసిన పంటల వివరాలను ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం ఆయన స్థానిక వ్యవసాయ



శాఖ కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో సాగు చేసిన పంటల వివరాలను వెబ్ ల్యాండ్ ఆధారంగా ఏ ఒక్క సర్వే నంబర్ మిస్ కాకుండా పంట నమోదు చేయాలన్నారు. తర్వాత ఆయన నానో ఎరువులైన నానో డిఏపి నానో ఏరియా ఉపయోగాలపై రైతులను చైతన్యపరిచే విధంగా సిబ్బందికి అవగాహన కల్పించారు. మితిమీరిన ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాలను రైతులకు వివరించి నానో యూరియా, నానో డిఏపి, ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి మళ్లించే విధంగా సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. యూరియా పంపిణీ పై సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకొని ప్రణాళిక ప్రకారం పంపిణీ చేయాలన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ సిబ్బంది లక్ష్మయ్య, అష్రాఫ్, హిమబిందు, రైతు సేవా కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలి

**ఓర్వకల్లు ప్రతినిధి, సెప్టెంబర్ 16, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** మంగళవారం నాడు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సంఘం జిల్లా సమితి సమావేశం జిల్లా అధ్యక్షులు కే నాగేంద్రయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగినది, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రామచంద్రయ్య రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం పాల్గొన్నారు ఈ సమావేశానికి జిల్లా నలుమూలల నుండి జిల్లా సమితి సభ్యులు రైతులు పాల్గొనడం జరిగింది ,ఈ సమావేశాన్ని ఉద్దేశించి రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి రామచంద్రయ్య రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం మాట్లాడుతూ ఖరీఫ్లో రైతులు వేసుకున్న పంటలు అధిక వర్షాల వల్ల నష్టపోవడం జరిగిందని వారు ఆ వేదన వ్యక్తం చేశారు ముఖ్యంగా ఉల్లి పంట టమాటో పంట రైతులు గిట్టుబాటు ధరలు లేక కొంతమంది రైతులు పంట పొలాల్లోనే వదిలివేయడం మరి కొంతమంది రైతులు మార్కెట్కు తెచ్చి పంట వదిలేసి పోవడం జరిగింది, టమోటో ఉల్లి రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలం చెందినది ఈ రకంగా ఉల్లి రైతులు టమాటో రైతులు ఎన్నడు లేని విధంగా గిట్టుబాటు ధరలు లేక పంట నష్టపోవడం జరిగింది, అధికార కూటమి ప్రభుత్వం ఉల్లి రైతుల నుండి క్వింటా 1200 రూపాయల ప్రకారం కొనుగోలు చేస్తామని చెప్పి అరకొర రైతులకు మాత్రమే ఉల్లి పంట కొనుగోలు చేసింది కానీ టమోటో ఉల్లి రైతులు గిట్టుబాటు ధరలు లేక మార్కెట్కు తెచ్చుకోలేక పంట






పొలాల్లోనూ రోడ్ల పైన వృధాగా వేసుకోవడం జరిగింది ఆదుకోవలసినకూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నది ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రాంతాలవారీగా రైతులు రైతు నాయకులు అందరు చర్చించుకుని క్వింటానికి ఉల్లికి 3000,వేల రూపాయల ప్రకారం టమోటో కేజీ 20 రూపాయల ప్రకారం ప్రతి కి పదివేల రూపాయల ప్రకారం కందికి 10 వేల రూపాయల ప్రకారం వేరుశనగకు 9000 రూపాయల ప్రకారం రైతుల నుండి నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేసింది అదేవిధంగా సెప్టెంబర్ 20 నుండి క్షేత్రస్థాయిలో ఖరీఫ్లో వేసుకున్న పంటలన్నిటిని పరిశీలన చేయాలని తీర్మానించింది అదేవిధంగా గ్రామస్థాయిలో సచివాలయాల ద్వారా రైతుల కంది పంటను కాపాడుకోవడానికి ప్రభుత్వమే నేరుగా డ్రోన్ల ద్వారా 50% సబ్సిడీతో పురుగుమందులను కలిపి మిగతా సగం రైతుల నుండి పంట వచ్చిన తర్వాత తీసుకునేటట్లు రైతుల కంది పంటను డ్రోన్ల ద్వారా పురుగుల మందుతో పిచ్చి కారి చేయాలని తీర్మానించింది రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాదిరిగా రైతులకు రెండు లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారుపంటల పరిశీలన తర్వాత రైతుల పక్షాన కలెక్టర్ కి వినతి పత్రాలు సమర్పించడం జరుగుతుందని వారు తెలిపారు కూటమి ప్రభుత్వం తక్షణమే క్షేత్రస్థాయిలో పంటలు పరిశీలన చేసి ఖరీఫ్ రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు , జిల్లా వ్యాప్తంగాఖరీఫ్ రైతులను ఆదుకోకుండా కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా రైతుల పక్షాన బలమైన ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు,

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డి రాజా సాహెబ్ కౌలు రైతు సంఘం కార్యదర్శి తిమ్మయ్య రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దంభోళంశ్రీనివాసరావు చేతి వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి కారన్న సిపిఐ పట్టణ కార్యదర్శి రామకృష్ణారెడ్డి సహాయ కార్యదర్శి మహేష్ పత్తికొండ తాలూకా రైతు సంఘం కార్యదర్శి సురేంద్ర రైతు నాయకులు సురేంద్ర యాదవ్ కాశి గోపాల్ కాజా రాముడు రంగన్న తదితరులు పాల్గొన్నారుజి

# టిడిపి కార్యకర్తను హాస్పిటల్లో పరామర్శించిన నందికొట్కూరు టిడిపి ఇన్చార్జి

**ఓర్వకల్లు ప్రతినిధి, సెప్టెంబర్ 16,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** మంగళవారం నాడు,ఓర్వకల్లు మండలం కనమడకల గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త వెంకటేశ్వర్లు బ్రెయిన్ స్ట్రోక్ వల్ల చికిత్స పొందుతునందున విషయం తెలుసుకునీ కర్నూలు పట్టణం గౌరి గోపాల్ హాస్పిటల్ లో అతని కుటుంబ సభ్యులను పరామర్శించి,మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరిన ఉమ్మడి జిల్లా టీడీపీ సీనియర్ నాయకులు నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి శ్రీ గౌరు వెంకట రెడ్డి మరియు బాపనపల్లె నాగిరెడ్డి టిడిపి కార్యకర్తలు అభిమానులు పరామర్శించడం జరిగింది



రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
బుధవారం17 సెప్టెంబర్ 2025



## మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, సెప్టెంబర్16 (రిపబ్లిక్ న్యూస్)**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా ఇన్‌చార్జి మినిస్టర్ సత్యకుమార్ యాదవ్ పుట్టిన రోజు వేడుకలు సోమవారం విజయవాడలో ఘనంగా జరిగాయి. నగరంలోని హోటల్ కాందారి (మురళి ఫార్చ్యూన్) లో జరిగిన ఈ వేడుకల్లో ఉమ్మడి కృష్ణాజిల్లా ప్రజాప్రతి నిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మంత్రివర్యులకు ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## విజయవాడ ఉత్సవ్ విజయానికి ప్రజాప్రతినిధుల ఏకగ్రీవ తీర్మానం

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, సెప్టెంబర్ 16 (రిపబ్లిక్ న్యూస్)**
రానున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ బోతున్న విజయవాడ ఉత్సవ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనే సంకల్పంతో సోమవారం విజయవాడ మురళి ఫార్చ్యూన్ హోటల్‌లో ఉమ్మడి కృష్ణాజిల్లా ప్రజాప్రతి నిధుల సమావేశం జరిగింది. ఉత్సవం విజయానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని నిర్ణయించగా, రాష్ట్ర సాంస్కృతిక వైభవం, సాంప్రదాయ కళలు, స్థానిక ప్రతిభ, పండుగ వైశిష్ట్యం దేశ విదేశాల దృష్టిని ఆకర్షించ నున్నదని వక్తలు పేర్కొన్నారు. ప్రభుత్వ మహోత్సవానికి ప్రజా భాగస్వామ్యం పెంచి, ప్రతి ఊరు పండుగ ఉత్సాహంతో మేళవిం చేలా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ సమావేశం లో పొలిట్ బ్యూరో



సభ్యులు వర్ల రామయ్య, జిల్లా ఇన్చార్జి మంత్రి సత్య కుమార్ యాదవ్, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు %ఆ% కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం, ఎంపీలు కేశినేని శివనాద్ చిన్ని, వల్లభనేని బాలశౌరి, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే



తంగిరాల సౌమ్యతో పాటు ఎమ్మెల్యేలు, మేయర్లు, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొని విజయవాడ ఉత్సవ్ ఘనవిజయానికి కట్టుబడి పనిచేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.

# "తెలుగు-సంస్కృత భాషల పునర్వైభవానికి కృషి చేస్తాను"

## తెలుగు సంస్కృత భాషల అకాడమీ చైర్మన్ ఆర్.డి. విల్సన్








**విజయవాడ ప్రతినిధి, సెప్టెంబర్16 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో మంగళవారం జరిగిన సంపాదకులు, రచయితలు, భాషాభిమానుల ఆత్మీయ సమ్మేళనంలో తెలుగు%-% సంస్కృత భాషల అకాడమీ చైర్మన్ ఆర్.డి.విల్సన్ (శరత్ చంద్ర) మాట్లాడారు. భాషాపరిరక్షణపై కట్టుబాటు : తెలుగు, సంస్కృత భాషల పరిరక్షణకు అకాడమీ ద్వారా కృషి చేస్తానని తెలిపారు. రచనల ద్వారా సేవ : సమాజంలో వెనుకబడిన వర్గాల హక్కుల కోసం ఉద్యమాలు నిర్వహించడంతో పాటు నవలలు, కథలు, నాటకాల ద్వారా సామాజిక చైతన్యం కలిగించానని గుర్తుచేశారు. భాషా సందేశం : భాషను కులం, మతం కి ఆపాదించవద్దని, నడుస్తున్న చరిత్రకు సాహిత్యం సాక్షి కావాలని సూచించారు. అకాడమీ కార్యక్రమాలు : ఉద్యోగుల సమస్యల పరిష్కారం, విద్యార్థులకు మరిన్ని సేవలు అందించే దిశగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ధన్యవాదాలు : ఈ బాధ్యత ఇచ్చిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ల సమావేశం కారణంగా హాజరు కాలేక పోయినా రాష్ట్ర ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ టెలిఫోన్ ద్వారా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ప్రధాన కార్యదర్శి రమేష్ నాయుడు, ఎమ్మెల్యే పార్థసారథి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్, ఏపీ లైబ్రరీ అసోసియేషన్ చైర్మన్ కోటేశ్వరరావు, మాజీ మంత్రి డొక్కా మాణిక్యవర ప్రసాద్ తదితరులు హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా జానపద గేయాలు, తెలుగు సాహిత్య పాటలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



## ప్రజలకు అండగా సీఎంఆర్ఎఫ్ - ఎమ్మెల్యే తాతయ్య





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, సెప్టెంబర్16 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మొత్తం 3,45,285 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితులకు సోమవారం తన నివాసంలో అందజేశారు.
లబ్ధిదారులు:అన్నెపాక విజయ్‌కుమార్ – 42,085 చిన్నికేసి సాంబయ్య – 62,000
భూక్య కోటేశ్వరరావు – 84,200మహమ్మద్ రఫీ – 1,22,000కరిశే ప్రవల్లిక – 5,000
కరిశే నవీన్ కుమార్ – 30,000మొత్తం: 3,45,285 (మూడు లక్షల నలభై ఐదు వేల రెండు వందల ఎనభై ఐదు రూపాయలు). ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ, "ప్రజల ఆరోగ్య సమస్యల పరిష్కారంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో దోహదం చేస్తోంది. ప్రజలకు సహాయం అందేలా కృషి చేయడం నా ధర్మం. ఎవరైనా అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడితే నా కార్యాలయం ద్వారా సీఎంఆర్ఎఫ్ దరఖాస్తు చేసుకోవచ్చు" అన్నారు. ఈ కార్యక్రమంలో బూధవాడ, తిరుమలగిరి గ్రామాలతో పాటు పట్టణ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## "విజయవాడ ఉత్సవ్ విజయవంతం కావాలి"

### - సామినేని ఉదయభాను





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, సెప్టెంబర్16 (రిపబ్లిక్ న్యూస్):** రానున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన "విజయవాడ ఉత్సవ్" సన్నాహక సమావేశం విజయవాడ మురళి ఫార్చ్యూన్ హోటల్‌లో జరిగింది. విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) ఆహ్వానం మేరకు ఈ సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జ్ మినిస్టర్ సత్యకుమార్ యాదవ్, జిల్లా శాసనసభ్యులు, కూటమి నాయకులతో పాటు ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ, మైసూరు దసరా ఉత్సవాల తరహాలో రాష్ట్రంలో మొట్టమొదటిసారి ఈ నెల 22 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించబడుతున్న "విజయవాడ ఉత్సవ్" ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఇలాంటి ప్రతిష్టాత్మక కార్యక్రమం చేపట్టిన లోకసభ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) కి ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ

**పూలే ఆశయ సాధనకై కృషి చేయాలి**

**జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ**

**మహిళా చైతన్య దీప్తి సావిత్రిబాయి పూలే**

**ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ**





**అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 16, (రిపబ్లిక్ న్యూస్):**
జ్యోతిబా పూలే దంపతుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల సాధనకు సమాజంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా పరిషత్ చైర్పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో జడ్పీ చైర్మన్ తన సొంత నిధులతో 6 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, శాసన మండలి సభ్యురాలు మంగమ్మ ,విశిష్ట అతిథులుగా అనంతపురం జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ , శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పలువురు ఎంపీపీలు జడ్పీటీసీలు బీసీ సంఘాల ప్రతినిధులు వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.
తొలుత పూజా కార్యక్రమం నిర్వహించి శిలాఫలకాలను ప్రారంభించారు. అనంతరం మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహం ప్రక్కనే ఏర్పాటుచేసిన స్వర్గీయ శ్రీమతి సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ లాంఛనంగా ఆవిష్కరించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని పీడిత వర్గ స్త్రీల అభివృద్ధికి ఆ మహనీయురాలు చేసిన కృషి ఎంత గొప్పదని పేర్కొన్నారు. ముఖ్యంగా కోట్లాది మంది పిల్లలకు అక్షరాలు నేర్పిన ఆదిదంపతులుగా భారతీయ సమాజంపై చెరగని ముద్ర వేసుకున్న పూలే దంపతులను చరిత్ర ఎప్పటికీ మరువదన్నారు. జ్యోతిబా పూలే ఒక గొప్ప సంస్కర్తగా జడ్పీ చైర్మన్ కొనియాడారు. మహిళా హక్కుల కోసం తన జీవితాన్ని త్యాగం చేసినట్లు తెలిపారు. స్వాతంత్ర ఉద్యమంలో తొలి మహిళ ఉద్యమ కారిణిగా, గొప్ప రచయిత్రిగా, సామాజిక కార్యకర్తగా గుర్తింపబడినట్లు పేర్కొన్నారు. నేటి తరం ఆమె త్యాగాలను తెలుసుకొని స్ఫూర్తి పొందాలన్నారు. ఆనాడు వివక్షకు గురవుతున్న మహిళలకు విముక్తి కల్పించిన గొప్ప యోధురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. మహిళల అభివృద్ధికి ఆమె చేసిన కృషి చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖింపబడుతుందన్నారు. 18 73 లో తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలేతో కలిసి సత్యశోధన సమాజాన్ని ప్రారంభించారని జడ్పీ చైర్మన్ తెలిపారు. తద్వారా సమాజంలో మహిళలకు జరుగుతున్న అనేక దురాగతలను రూపుమాపడానికి కృషి చేశారన్నారు. సావిత్రిబాయి అనేక సామాజిక సమస్యలపై కూడా అలుపెరుగని పోరాటం చేసి స్త్రీలను చైతన్య పరచడానికి 18 52లో మహిళా సేవా మండల్ అనే మహిళా సంఘాన్ని స్థాపించి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ సంక్షేమానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా పరిషత్ చైర్పర్సన్ పేర్కొన్నారు.

**మహిళా చైతన్య దీప్తి స్వర్గీయ సావిత్రిబాయి పూలే**

అంతకుముందు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మనదేశంలో ఆడపిల్లల చదువు వాళ్ళ అభివృద్ధి గురించి మాట్లాడుకోవాలంటే ముందుగా గుర్తుకు వచ్చేది సావిత్రిబాయి పూలే అని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు. ఆ రోజుల్లో దేశంలో చాలామంది మహిళలు చదువు ,సంపద వంటి సమస్త హక్కులు నిరాకరించబడి అంధకారంలోకి నెట్టబడ్డారని ఈ మానవ నిర్మిత అడ్డుగోడలను ఎదిరించిన మొట్టమొదటి భారత దేశ ఉపాధ్యాయురాలుగా నిలిచిన మహిళా చైతన్య దీప్తి స్వర్గీయ సావిత్రిబాయి పూలే అని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అభివర్ణించారు. ఈ మాతృమూర్తి మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని నాయాగావ్ అనే గ్రామంలో 1831 జనవరి 3న ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించిందని నిరక్షరాస్య అమాయక బాల్యంలో జీవిస్తున్న ఆమెకు 9వ ఏటనే నిమ్న వర్గాల అభ్యున్నతి కృషిచేసిన 12 సంవత్సరాల జ్యోతిరావు పూలే తో వివాహం జరిగినట్లు తెలిపారు. భర్త ప్రోత్సాహంతో ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి విద్యావంతురాలై ఉపాధ్యాయ శిక్షణ, వివక్షకు పితృస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన ధీర మహిళ సావిత్రిబాయి పూలే అని అన్నారు. ముఖ్యంగా బాల్యవివాహాలకు మూఢనమ్మకాలకు సతి సహగమనానికి వ్యతిరేకంగా తన భర్త జ్యోతి బా పూలే తో కలిసి అనేక ఉద్యమాలను నడిపినట్లు ఎంపీ తెలిపారు. వితంతు పునర్వివాహాల కోసం కృషి చేశారని కళాశాలలో విశ్వవిద్యాలయాలను స్థాపించి సమాజంలో ప్రతి ఒక్కరికి అక్షరాస్యత ప్రాధాన్యతను కల్పించారన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ బీసీ మైనార్టీల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు ఎంపీ లక్ష్మీనారాయణ తెలిపారు. భారతదేశ ప్రధాని మోది అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో బీసీ వర్గాల అభ్యున్నతి కి కృషి చేయడం జరుగుతున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. ముఖ్యంగా బీసీ చట్టాల అమలుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకున్నాయని 43 శాతం బీసీల రిజర్వేషన్ చట్టం అమలుకు సన్నాహాలు జరుగుతున్నట్లు ఎంపీ. అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో శివశంకర్ డిప్యూటీ సీఈఓ వెంకటసుబ్బయ్య, పలువురు ఎంపీపీలు జడ్పీటీసీలు వివిధ శాఖల అధికారులు బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## చందాపురం ఫీవర్ సర్వేలో పాల్గొన్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, సెప్టెంబర్16 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ మండలం చందాపురం గ్రామంలో సోమవారం నిర్వహించిన ఫీవర్ సర్వే కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్వయంగా పాల్గొన్నారు. వైద్య సిబ్బందిని సంప్రదించి డయేరియా కేసులు ఉన్నాయా అని అడిగి తెలుసు కున్నారు. ప్రతి ఇంటిని సమగ్రంగా సర్వే చేయాలని ఆమె ఆదేశించారు. డెంగ్యూ, మలేరియా, డయేరియా వంటి వ్యాధులను ముందస్తుగా గుర్తించి చర్యలు తీసుకోవడమే ఈ సర్వే లక్ష్యం. ప్రజల ఆరోగ్యం మా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం అని ఎమ్మెల్యే సౌమ్య పేర్కొన్నారు. ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది ఇంటింటికీ తిరుగుతూ సర్వే నిర్వహించగా, ఎమ్మెల్యే స్వయంగా పలు ఇళ్లను సందర్శించి సమస్యలు విన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మన సంస్కృతికి గుర్తైన బొమ్మల సంరక్షణకు ప్రభుత్వ కసరత్తు

### తెల్లపొణికి, అంకుడు చెట్ల పెంపకానికి ప్రత్యేక ప్రాజెక్టు

### కలెక్టర్ విజ్ఞప్తిపై సీఎం నారా చంద్రబాబు నాయుడు హామీ





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, సెప్టెంబర్16 (రిపబ్లిక్ న్యూస్)**
కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మలు మన సంస్కృతి, ఈ కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర సచివాలయంలో జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ఈ అంశాన్ని ప్రస్తావించారు. బొమ్మల తయారీకి అవసరమైన తెల్లపొణికి, అంకుడు చెట్లు అడవుల్లో అంతరించి పోతుండటంతో కళాకారులు ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ వివరించారు. ఈ నేపథ్యంలో ప్రత్యేక ప్రాజెక్టు ద్వారా చెట్ల పెంపకానికి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన సీఎం, బొమ్మల తయారీకి అవసరమైన కలప అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఇందుకు సంబంధించి రెండు జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు.

## విజయవాడ ఉత్సవ్ సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, సెప్టెంబర్16 (రిపబ్లిక్ న్యూస్)**విజయవాడ మురళి ఫార్చ్యూన్ హోటల్‌లో జరిగిన "విజయవాడ ఉత్సవ్" సన్నాహక సమావేశంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ ఉత్సవ్ రాష్ట్ర సంస్కృతి, కళలు, సంప్రదాయా లను ప్రపంచానికి పరిచయం చేసే వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజలు ఉత్సవాలను ఆత్మీయంగా ఆహ్వానించి విజయవాడను సాంస్కృతిక రాజధానిగా నిలబెట్టాలని పిలుపునిచ్చారు.



# అనుమతులు లేకుండా

# ఎర్రమట్టి తరలిస్తున్న టిప్పర్ల పట్టివేత

### 5 టిప్పర్లుపట్టివేత కేసు నమోదు

### అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవు ఎస్.ఐ. విట్టల్ రెడ్డి





మట్టి తవ్వకాలను అడ్డుకున్న గ్రామస్తులు



తవ్వకాలపై నిలదీస్తున్న కాంగ్రెస్ నాయకులు భీమయ్య

**యాలాల. సెప్టెంబర్ 16 (రిపబ్లిక్ న్యూస్)**

యాలాల మండలం దౌలాపూర్ గ్రామ శివారు లో గుర్తు తెలియని వ్యక్తులు ఎర్రమట్టి త్రవ్వకాలు జరిపి అక్రమంగా టిప్పర్ల లో ఎటువంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న 5 టిప్పర్లను యాలాల పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం అక్రమంగా అనుమతులు లేకుండా ఎర్రమట్టిని తరలిస్తున్న ఐదు టిప్పర్లను పట్టుకున్నట్లుగా తెలిపారు నాలుగు టిప్పర్లలో మట్టి ఒక టిప్పర్ ఖాళీగా ఉండడం చేత అనుమతి పత్రాలు లేనందున పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు 5 టిప్పర్లపై సంబంధిత శాఖకు అప్పగించి వాటి పై చర్యలు తీసుకుంటామని తెలిపారు.అలాగే దౌలాపూర్ గ్రామస్థుడు వడ్డె రాములు మరియు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు భీమయ్య అక్రమ మట్టి తవ్వకాలపై మాట్లాడుతూ. దౌలాపూర్ గ్రామ శివారులో సర్వే నెంబర్ 69,71, 73 లో అక్రమంగా మట్టి త్రవ్వకాలు జరుపుచున్న మట్టి మాఫియా దౌలాపూర్ గ్రామస్థులను భయ బ్రాంతులకు గురిచేసి అక్రమంగా మట్టిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారనీ అన్నారు. గ్రామ పంచాయతీ అనుమతి తీసుకుని పంచాయతీ కి రుసుము కట్టాలని తెలిపారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు వచ్చి అక్రమంగా మట్టి ని తరలిస్తున్న 5 టిప్పర్లను పోలీసు స్టేషన్ కు తరలించడం జరిగిందనీ అన్నారు. అక్రమ రవాణా పై ఎలాంటి పై పైరవీలకు తావు ఇవ్వకుండా వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## బోయకొండ కొండక్రింద గల షాపులకు భహిరంగ వేలం

**చౌడేపల్లి సెప్టెంబర్ 16 రిపబ్లిక్ న్యూస్**



ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానం నందు షాపు, రూముల వ్యాపారం చేసుకునేందుకు బహిరంగ వేలం వేశారు అమ్మవారి దేవస్థానం కొండ కింద భాగంలో షాపింగ్ కాంప్లెక్స్ నందలి రూములను వ్యాపారం చేసుకునేటకు లైసెన్స్ హక్కులు మంజూరి నిమిత్తం సెప్టెంబర్ 16 నుండి సెప్టెంబర్ 18 తేదీ వరకు కొండ కింద గెస్ట్ హౌస్ నందు బహిరంగ వేలం మరియు స్టీలు టెండర్ నిర్వహించబడినని గతంలోనే దేవస్థానం ఉప కమిషనర్ ఏకాంబరం తెలియజేశారు. షాపులో టెండర్ కొరకు దరఖాస్తు తో పాటు 20 వేల రూపాయలు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానం, దిగువపల్లి పేరిట పుంగనూరులో చెల్లుబాటు అయ్యే విధంగా బ్యాంకు డిడి సమర్పించాలని తెలియజేశారు. ఈ టెండర్ కాలము మొదటి సంవత్సరం 2025-26,2026-27,2027-28 ఏడాదికేడాది ముందస్తుగా బాడుగ చేయించవలెను. లైసెన్స్ దారుడు షాపు నందు మత్తు పదార్థాలు ప్రభుత్వ నిషేధిత పదార్థాలు విక్రయించరాదు. అట్లు విక్రయం చేసిన యడల దేవస్థానము అధికారులు లైసెన్స్ ను రద్దు పరిచే అవకాశాలు ఉన్నాయి. మొదటి రోజు 45 షాపులకు ధరఖాస్తులు అందాయని, దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఉపకమీషనర్ ఏకాంబరం తెలియజేశారు.

## మండల స్థాయిలో కబడ్డీ పోటీలు





**చౌడేపల్లి సెప్టెంబర్ 16 రిపబ్లిక్ న్యూస్** చారాలా ఉన్నత పాఠశాలలో ఎస్జీఎఫ్ఎల్ క్రీడల్లో భాగంగా మండల స్థాయి కబడ్డీ పోటీలు అండర్ 14,17 బాల బాలికల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు మండలంలోని ఉన్నత పాఠశాలల నుంచి విద్యార్థులు 200 మంది పాల్గొన్నారు. పోటీలకు మండల విద్యాశాఖ అధికారి కేశవరెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక ప్రారంభించారు. ఈ ఆటల పోటీలలో సీనియర్ బాలిక విభాగంలో పుదీపట్ల విన్నర్స్, చౌడేపల్లి రన్నర్స్, బాలర విభాగంలో చౌడేపల్లి విన్నర్స్ , పుదీపట్ల రన్నర్స్, జూనియర్ బాలుర విభాగంలో చారాల విన్నర్స్, పుదీపట్ల రన్నర్స్, జూనియర్ బాలికల విభాగంలో పుదీపట్ల విన్నర్స్, చౌడేపల్లి రన్నర్స్ ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పిడి రామచంద్ర, మండల కోఆర్డినేటర్ వెంకటేష్, బసవ మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మండలంలోని పలు గ్రామపంచాయతీలో రచ్చబండ కార్యక్రమం: వైఎస్ఆర్సిపి





**చౌడేపల్లి సెప్టెంబర్ 16 రిపబ్లిక్ న్యూస్** చౌడేపల్లి మండలంలోని కాగతి,కొండయ్య గారి పల్లి, లద్దిగం, ఆమినిగుంట గ్రామపంచాయతీలలో వైయస్సార్ సిపి నాయకులు రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వజ్ర భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి సూచనలతో, పెదిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు, ఈరోజు చౌడేపల్లి మండలంలోని పలు గ్రామపంచాయతీలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రతి గ్రామ స్థాయి నాయకులకు కమిటీ ఏర్పాటు విధానాలు, నియమ నిబంధనలో అమలు పద్ధతులు స్పష్టంగా వివరించాము. అలాగే మండల స్థాయి నాయకులు, గ్రామస్థాయి నాయకులు ఒకే వేదికపై చేరి, పార్టీ బలపరచడంలో వారి పాత్రలు బాధ్యతలు, ముందుకు అనుసరించవలసిన దిశలో స్పష్టమైన మార్గదర్శకత పొందారు. అలాగే ప్రతి గ్రామంలో విభాగాల ఆధారంగా కమిటీలు నిర్మించి యువత, మహిళలు, రైతులు, బిసి, ఎస్సీ, ఎస్టి, మైనార్టీ, సోషల్ మీడియా, వాలంటీర్ల వరకు అన్ని వర్గాలకు ప్రతినిధిత్వం కల్పించాలన్న స్పష్టమైన ఆదేశాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ బలోపితం మరియు సంస్థాగత గ్రామపద్ధత మరింత బలబడుతుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చౌడేపల్లి మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు నాగభూషణం రెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు రుక్మిణమ్మ , వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు వెంకటరమణ, సర్పంచులు సంఘ అధ్యక్షులు కృష్ణారెడ్డి, నాయకులు చంగా రెడ్డి, మల్లీశ్వర్ రెడ్డి, వెంకటరెడ్డి, చలపతి నాయుడు, సిద్ధిక్ భాష, షంషీర్, మునికృష్ణ నాయుడు, రమేష్ రెడ్డి, మరియు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### చిత్తూరు నగరంలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో

# దళిత రణభేరిని జయప్రదం చేయండి

**చిత్తూరు జిల్లా ప్రతినిధి ( రిపబ్లిక్ న్యూస్ )సెప్టెంబర్ 16** దర్గా సర్కిల్ బిఆర్ అంబేద్కర్ సర్కిల్ నందు దళిత రణభేరి పాంప్లెట్ ఆవిష్కరణ చేయడం జరిగింది ఈరోజు 24 -09-2025 తేదీన ధర్నా చౌక్ విజయవాడ నందు జరుగుతున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన చిత్తూరు జిల్లా ఇన్చార్జ్ బ్రాహ్మణపల్లి లోకనాథం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అనేక సంఘటనలను జరిగాయి %వీ నా ూా% పంతం నానాజీ గారు దళిత డాక్టర్ను కులం పేరుతో దూషించడం జరిగినది డిప్యూటీ సీఎం గారు ఇలాకాలో పల్లం గ్రామంలో దళితులను బహిష్కరించడం బహిష్కరించడం నిదర్శనం తిరుపతి ఇంజనీర్ కాలేజీలో దళిత విద్యార్థినిపై జేమ్స్ పై దాడి చేయడం జరిగింది



ఎస్సీ యూనివర్సిటీలో ప్రభుత్వ ఉద్యోగ ప్రొఫెసర్ కుర్చీ లేకుండా చేయడం ప్రభుత్వానికి పరాకర్షణ చేరింది తెలియజేశారు చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి %జ%, ఉదయ్ కుమార్ మాట్లాడుతూ నగిరి మండలం తడు కుపేటలో దళిత యువకులు చెప్పులు వేసుకుని తిరిగారని వారిపై దాడి చేసి వారి బైకులను కాల్చి వేయడం జరిగింది ఓట్ల కోసం ఇల్లులు తిరిగి ఓట్లు వేయించుకొని దళితులపై కుల వివక్షత చూపించడం జరిగినది సీనియర్ నాయకులు %ని%, నాగేశ్వరరావు మాట్లాడుతూ టిడిపి జనసేన కార్యకర్తలు అరాచకలను నియంత్రించడంలో ప్రభుత్వం వైపలైంది బహుజన మేధావులారా విజయవాడలో జరుగుతున్న ధర్నా జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ డి పి ఐ నాయకులు ఆసిఫ్ సాదిక్ చిత్తూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎన్ గురునాథం కేసి మహానంది గారు చిత్తూరు జిల్లా కార్యదర్శిబాబు గారు దర్గా సర్కిల్ థామస్ గారు పాల్గొన్నారు

## కుప్పం లో వడ్డీ వ్యాపారస్తులు నుండి పది రూపాయలు వడ్డీ విముక్తి చేయండి అంటున్న పేద కుటుంబం

**కుప్పం రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 16**

కుప్పం మండలం గుడ్లనాయన పల్లి పంచాయితీ ఊరి నాయన కొత్తూరు గ్రామానికి చెందిన బాలప్ప మల్లికా అనే దంపతులు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తుంటారు . వ్యవసాయం కోసం అదే గ్రామానికి చెందిన. కదిరివేలు , మల్లమ్మ అనే దంపతుల వద్ద నూటికి మూడు రూపాయలు చొప్పున వడ్డీ ఇవ్వాలని మూడు నెలల గడువుకు 50 వేలు తీసుకోవడం జరిగిందని. సకాలంలో అప్పు చెల్లించకపోవడంతో నూటికి పది రూపాయలు అంటూ వడ్డీని పెంచడం జరిగిందని. బాలప్ప కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.నాలుగు సంవత్సరాలకు గాను సుమారు నాలుగు లక్షల 80 వేల రూపాయలు వడ్డీ చెల్లించడం జరిగిందని. గత రెండు నెలలుగా వడ్డీ చెల్లించకపోవడంతో. అప్పు ఇచ్చిన కదిరి వేలు దంపతులు రాత్రి 12 గంటల సమయంలో బాలప్ప కుటుంబ సభ్యులు తమ ఇంట్లో నిదురిస్తుండగా ఒకసారిగా చొరబడి



తాము అప్పుగా ఇచ్చిన 50 వేల రూపాయలు అసలు వడ్డీ ఇప్పుడే చెల్లించాలని తనపై, కుటుంబం పై దాడికి దిగడం జరిగిందని అడ్డు వచ్చినా పిల్లలపై కూడా చేయి చేసుకోవడం జరిగిందని. బాలప్పకు తీవ్రంగా గాయాలు కావడంతో భార్య మల్లికా ఆయనను కుప్పం ప్రాంతీయ ఆసుపత్రిలో చేర్పించడం జరిగిందని. బాలప్ప కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ విషయమై కుప్పం పోలీసులకు కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని బాలప్ప భార్య మల్లికా తెలిపారు.



అధికారులు వెంటనే స్పందించి తముక్కు న్యాయం చేసి తమను వారి వద్ద నుండి కాపాడాలని కోరారు.

## శ్రీశైలం ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతుల త్యాగాలకు దక్కని ఫలితం :బొజ్జ దశరథరామిరెడ్డి.

**నంద్యాల, సెప్టెంబర్ 16,(రిపబ్లిక్ న్యూస్):ఐ**

బనకచర్ల సాక్షిగా రాయలసీమ సాగునీటి హక్కులపై దాడి ఏ విధంగా జరిగిందో ప్రత్యక్షంగా చూపిస్తూ రాయలసీమ ప్రజాసంఘాల ప్రతినిధులకు అవగాహన పెంచే కార్యక్రమాన్ని రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో విజయవంతంగా చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు వైన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న రాయలసీమ ప్రజా సంఘాలు ప్రతినిధులు రాయలసీమలోని ఏ ప్రాజెక్టు ఆయకట్టుకు సక్రమంగా నీరు పారడం లేదని ఆవేదన వెలబుచ్చారు.ఈ కార్యక్రమంలో బొజ్జా దశరథ రామి రెడ్డి మాట్లాడుతూ లక్షలాది ఎకరాలను శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణానికి, %srmc, srbc%, గాలేరునగరి, హంద్రీనీవా, తెలుగుగంగ కాలువల, రిజర్వాయర్ల నిర్మాణానికి రాయలసీమ రైతాంగం తమ భూములు త్యాగం చేసినప్పటికీ, ప్రాజెక్టుల ద్వారా నేటికీ నీరు చేరకపోవడంతో త్యాగానికి ఫలితంగా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీశైలం రిజర్వాయర్ వరద ఉన్న 30 రోజుల్లో రోజుకు నాలుగు టి ఎం సీ ల చొప్పున 120 టిఎంసి ల కృష్ణా జలాలను రాయలసీమ ప్రాజెక్టులకు తీసుకునే రిజర్వాయర్లు ఉన్నప్పటికీ, ప్రధాన కాలువల్లో ఉన్న చిన్న చిన్న అడ్డంకులు తొలగించకపోవడం వల్ల 40 టిఎంసీ ల జలాలను కూడా తరలించలేని పరిస్థితి నేటికీ కొనసాగుతూనే ఉంది. . ఈ సంవత్సరం లాంటి అత్యధిక రోజులు శ్రీశైలం ప్రాజెక్టుకు వరద వచ్చిన సందర్భంలో కూడా 70 రోజుల్లో 90 టిఎంసీ ల నీటిని రాయలసీమ రిజర్వాయర్లకు



తరలించినప్పటికీ, పంట కాలువలు లేకపోవడం వల్ల నిర్దేశి ఆయకట్టులో 40 శాతానికి కూడా నీరు ఇవ్వలేని పరిస్థితి ఉంది.రాయలసీమ నీటి హక్కులను గౌరవిస్తూ ఈ ప్రాజెక్టులకు 30 రోజుల్లో వరద జలాలను తరలించడానికి ప్రధాన కాలువలలో ఉన్న చిన్న అడ్డంకులు తొలగించడం, చివరి ఆకట్టుకు నీరు అందించడానికి పంట కాలవలను నిర్మాణం చేపట్టే అంశాలను ప్రభుత్వం విస్మరించిందని బొజ్జ ఆవేదన వ్యక్తపరిచారు. ఆ పని చేపట్టక పోగా రాయలసీమ హక్కుగా ఉన్న నీటిని, కుందూనదికి తరలించడానికి ఎస్సార్ బీసీ రెగ్యులేటర్ ద్వారా గోరకల్లు రిజర్వాయర్ కు నీటిని చేర్చే కాలువకు శాశ్వత అడ్డుకట్ట వేసి, ఆ కాలువ గట్టు తెంచి ఎస్కేప్ ఛానల్ కాలువకు మళ్లించడం రాయలసీమ సాగునీటి హక్కులపై దాడిగా ఆయన అభివర్ణించారు. రాయలసీమ నీటి హక్కులను గౌరవించకుండా రాయలసీమ ప్రాజెక్టులకు నీరు ఇవ్వకుండా, కృష్ణా జలాలను నెల్లూరు వైపు సముద్రానికి తీసుకుపోవడానికి చేపట్టబోతున్న కార్యక్రమాన్ని బొజ్జా దశరథం రెడ్డి తీవ్రంగా వ్యతిరేకించారు.రాయలసీమలోని ప్రతి ప్రాజెక్టుకు చివరి ఆయకట్టుకు నీరు ఇచ్చేంతవరకు, రాయలసీమ నుండి ఏ ప్రాంతానికి ప్రాజెక్టులను చేపట్టరాదని, రాయలసీమ హక్కులను గౌరవించడానికి రాష్ట్ర సాగునీటి బడ్జెట్లో 80% నిధులను కేటాయించి వచ్చే రెండు సంవత్సరాల కాలంలో పెండింగ్ పనులను పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పర్యావరణాన్ని వినాశనం చేస్తూ కుందూనదిని కాలువగా మార్చే కార్యక్రమాన్ని ప్రభుత్వం నిలుపుదల చేసేలాగా, పెద్ద ఎత్తున ఉద్యమ కార్యక్రమానికి సిద్ధం కావాలని రాయలసీమ ప్రజా సంఘాలకు ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా సాధన సమితి నాయకులు గంగిరెడ్డి, రామకుమార్, భారతీయ కిసాన్ సంఘ నాయకులు సహదేవరెడ్డి, కర్నూలు జిల్లా సాధన సమితి నాయకులు శేషాద్రి రెడ్డి, న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, సామాజిక రాయలసీమ నాయకులు డాక్టర్ నాగన్న, రాయలసీమ విద్యావంతుల నాయకులు అరుణ్, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సమితి నాయకులు రామకృష్ణారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల నాయకులు రామాంజనేయులు, విరసం నాయకురాలు వరలక్ష్మి, బసవేశ్వర రైతు సంఘం నాయకులు ఎంసీ కొండారెడ్డి, కుందూ పోరాట సమితి నాయకులు డాక్టర్ శ్రీధర్ రెడ్డి, ఎస్ ఆర్ బి సి కాల్వ బాధితుల ప్రతినిధులు మహానంది రెడ్డి, శ్రీనివాసులు , కుందూనది వరద బాధితుల ప్రతినిధులు శ్రీనివాసరెడ్డి, రాయలసీమ సాగునీటి సాధన సమితి కార్యవర్గ సభ్యులు చెరుకూరి వెంకటేశ్వర నాయుడు మహేశ్వర్ రెడ్డి నిట్టూరి సుధాకర్ రావు, శ్రీహరి, పట్నం రాముడు, బెక్కెం రామ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి తలపై కొట్టి పుర్రె పగిలేలా చేసినటువంటి

## భాష్యం పాఠశాల యాజమాన్యం పైన వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు మున్నా

**పుంగనూరు ప్రతినిధి సెప్టెంబర్ 16 రిపబ్లిక్ న్యూస్**

స్థానిక పుంగనూరు పట్టణంలో ఉన్నటువంటి భాష్యం పాఠశాలలో విద్యార్థిని తలపుర్రె చిట్లే లాగా కొట్టినటువంటి పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేసి ఆ పాఠశాల యొక్క గుర్తింపును వెంటనే రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఈఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు మున్నా మాట్లాడుతూ పుంగనూరులోని భాష్యం పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న సాత్విక(11)నీ అల్లరి చేస్తుందని ఈ నెల 10న ఓ టీచర్ స్కూల్ బ్యాగ్ తో కొట్టాడు అలా జరిగినప్పటి నుంచి తనకు తలనొప్పిగా ఉండడంతో ఆమెను ఆసుపత్రికి తీసుకెళ్లగా ఆమె ఎప్పుడూ విరిగినట్టుగా ఎక్సరేలో తేలింది

విద్యార్థులకు చదువు చెప్పాల్సినటువంటివి ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రాణాల మీదకు తీసుకురావడం చాలా బాధాకరం అని ఆయన అన్నారు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో చదివేటటువంటి విద్యార్థులను సరిగ్గా చదవడం లేదని లేదా ఫీజులు కట్టడం లేదని అల్లరి చేస్తున్నారని ఈ విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను కొట్టడం చాలా సామాన్యంగా మారిపోయింది. లక్షల ఫీజులు తీసుకొని చదువు చెప్పకుండా విద్యార్థులను చితకబాది వలప్రాణాల మీదుకు తెస్తున్నటువంటి






ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాల పైన జిల్లా విద్యాశాఖ యంత్రాంగం వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు విద్యను వ్యాపారం చేస్తూ విద్యార్థుల ప్రాణాల మీదకు తెస్తున్నప్పటికీ కూడా ఎక్కడా కూడా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల పైన చర్యలు తీసుకున్న దాఖలు లేవు ఎన్నో మార్లు విద్యాశాఖ అధికారులకు వినతి పత్రాలు అందజేసినప్పటికీ కూడా ఎక్కడా కూడా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపైన రైట్స్ నిర్వహించి వారిపై చర్యలు తీసుకున్న దాఖలు ఎక్కడా కూడా లేవు విద్యాశాఖ అధికారులు ఇలాంటిది ఏదైనా జరిగినప్పుడు వారి యొక్క విధులు నిర్వహిస్తారు తప్ప మిగిలిన సమయంలో ఎక్కడా కూడా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాల పైపు కన్నీటి కూడా చూడడం లేదు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాల యాజమాన్యాలు వాళ్ళు ఇష్టానుసారంగా పాఠశాల పర్మిషన్లు లేకపోయినా వాళు ్ళ ఇష్టానుసారం ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటూ ఇష్టానుసారం పాఠశాల నడుపుతున్న కూడా కనీసం ఒక్కసారి కూడా వారి వైపు కన్నెత్తి చూడకపోవడం చాలా బాధాకరం అన్నారు ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు కళ్ళు తెరిచి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో జరుగుతున్నటువంటి సరిచేయాలని ఆయన డిమాండ్ చేశారు గాయపడినటువంటి విద్యార్థిని ఆరోగ్యం కుదుటపరేవరకు మొత్తం ఖర్చును పాఠశాల యాజమాన్యమే భరించాలని ఆయన అన్నారు

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పుంగనూరు నియోజకవర్గ నాయకులు ధనుంజయ,ప్రవీణ్,రాజేష్, లోకి, బాలసుబ్రమన్యం తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రిలో వసతులు కరువు ??

## 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా ఏర్పాటు చేయాలి - రాయికల్ మండలం ప్రజలు

**రాయికల్ పట్టణం, సెప్టెంబర్ 16,( రిపబ్లిక్ న్యూస్)**

రాయికల్ ప్రభుత్వం ఆస్పత్రి 30 పడకలుగా ఉన్న ఆస్పత్రిని వందపడక ల అస్పత్రిగా మార్చాలని రాయికల్ మండల ప్రజలు కొడుతున్నారు జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో గల సివిల్ హాస్పిటల్ వైద్య విధాన పరిషత్ గా మారి రోగులకు సేవలు అందిస్తుంది ఈ ఆస్పత్రి దాదాపు 90 గ్రామాలకు కూడలి కానీ ఆసుపత్రి సౌకర్యాలు మాత్రం మెరుగుపడలేదు 25 నెల క్రితం ఇది ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా ఉండగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ రాయికల్ వైద్య విధాన పరిషత్ అస్పత్రిగా మార్చబడింది

జగిత్యాల జిల్లాలో రాయికల్ ధర్మపురి రెండు ఆసుపత్రిలు మాత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి వైద్య విధాన పరిషద్గ మార్చారు ధర్మపురి కూడా వైద్య విధాన పరిషద్ కానీ డాక్టర్లు కాంపౌండర్లు తగినంత సిబ్బంది వసతులు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమాకుర్చడు కానీ జగిత్యాల ఎమ్మెల్యే పరిధిలోగల రాయికల్ వైద్య విధాన పరిషత్ గా మార్చడం సంతోషమే వసతులు డాక్టర్లు మాత్రం నియమించడంలో విఫలంమయ్యారు రెండు సంవత్సరాల నుండి గతంలో బుగ్గారాము శాసనసభ్యులు జువ్వడి రత్నాకర్ రావు రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా మార్చాడు అప్పటినుండి కోరుట్ల తదితర గ్రామాల వారు రాయికల్ 30 పడకల ఆసుపత్రి ఉందని కొరుట్లాలేగాని లేదని 30 పడకలను కోరుట్లా కు మార్చాలని కోరుట్ల బస్టాండ్లలో రిలే నిరాహదీక్ష లు చేపట్టారు ఈ ఆస్పత్రి ఈ విధంగా ఉంది ఇక ఉన్న ఆస్పత్రిలో సిబ్బంది లేక వర్షాకాలం వస్తే హాస్పిటల్ లో నీరు నిండి ఉండును మొత్తం ఉరుపుతో నిండి ఉంటుంది ఏమి చేయలేని స్థితిలో ఆస్పత్రి ఉంది ఇప్పుడు ప్రస్తుతానికి కలెక్టర్ సత్యప్రసాద్ మూడుసార్లు ఈ హాస్పిటల్ ను సందర్శించి డాక్టర్లకు పలు సూచనలు చేశారు హాస్పిటల్లో మొత్తము నర్సులు 15 మంది ఇద్దరు హెడ్ నర్సులువున్నారు పద్మావతి సుమలత ఉండగా 14 మంది ఏఎన్ఎం లు వున్నారు వీరే కాకుండా నాలుగో తరగతి సిబ్బంది 13 మంది ఉన్నారు

ఈ ఆస్పత్రి కట్టిన నుండి కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో వర్షాకాలం వచ్చిందంటే ఆసుపత్రి మొత్తం నీటితో నిండిపోతుందని ఈ విషయమై పలుమార్లు రాయికల్ మాజీ చెర్మన్ కమిషనర్ కు జిల్లా కలెక్టర్కు వైద్య విధాన పరిషత్ కు ఎన్నోసార్లు రాత పూర్వకంగా కూడా ఇచ్చామని కానీ ఫలితం మాత్రం శు న్యా%శీ% అని డాక్టర్ లు వాపోయారు

గతంలో ప్రాథమిక ఆసుపత్రి ఉన్నప్పుడు సౌకర్యాలు




కొంచెం మేరుగ్గ వుండే కానీ ఇప్పుడు మాత్రం వైద్య విధాన పరిసద్ అయిన అభివృద్ధి లో శూన్యం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఈ వైద్య విధాన పరిషత్ కు చైర్మన్గా 25 నెలలు గడుస్తున్న ఏలాంటి పురోగతి లేదు గతంలో పండ్ల డాక్టర్ కంటి డాక్టరు ఉండిరి కానీ ఆ డాక్టర్లు మాత్రం లేరు వారికి ట్రాన్స్ఫర్ అయిన నుండి ఇంతవరకు ఎవరు రాలేరు ముఖ్యంగా రాయికల్ పట్టణం పెద్ద రవాణా కేంద్రంగా ఏర్పడిన జనాలు వైరల్ ఫీవర్ తో రోడ్ యాక్సిడెంట్లు తరచుగా జరుగుతుంటాయని వారిని స్పెషల్గా జగిత్యాల ఆస్పత్రిలకు తరలించడం జరుగుతుందని ప్రజలు అంటున్నారు ఇక హాస్పిటల్ లో ప్రశుతి సమయల్లో ఆపరేషన్ జరిగినప్పుడు విద్యుత్ లేకపోతే ఆ రోగుల పరిస్థితి ఏంది? కేవలం ఒక ఇన్వేటర్ పెట్టినారు అది సరిపోలేదు అని వెంటనే జనరేటర్ ఏర్పాటు చేయాలని మనిషికి ప్రాణం అవసరం కానీ రూపాయలు కాదు కదా సౌకర్యాలు లేని ఈ వైద్య విధానా పరిషత్ ఉంటే%శీ%దీ పోతే%శీ%ది రోగుల అవసరాలు తీర్చడానికి ఉన్న సదుపాయాల అవసరం కదా అలాంటి అవసరాలు తీర్చడానికి ప్రభుత్వ దృష్టికి తీసుకొకపోవడం ఒక మూర?త్వ చర్య ప్రతి విషయాన్ని ప్రజలు చెప్పాలా కదా!! సరైన సదుపాయాలు నాయకులు సమకూర్చాలి ఒక ఇల్లు బాగుపడాలంటే తల్లి తండ్రి అవసరం ఒక వీధి బాగుపడాలంటే ఆ వీధిలో ఉన్న నాయకుడు బాగుండాలి గ్రామం బాగుండాలంటే సర్పంచ్ బాగుండాలి పట్టణం బాగుండాలంటే పట్టణ చైర్మన్ బాగుండాలి ప్రభుత్వానికి మంచి చెడులు చెప్పే విధంగా వారతిగా ప్రభుత్వానికి ప్రజలకు జవాబుదారిగా ఉండాలి

ఇక కనీస అవసరాలు అయినా విద్యుత్ బాత్రూములు చెడిపోతే కలెక్టర్ ఒకసారి హాస్పిటల్ సందర్శించి వారి అవసరాలు తగ్గట్టు రిపేర్ల కొరకు పది లక్షల రూపాయలతో బాత్రూములు విద్యుత్ అవసరలకు తగ్గట్టు రిపేర్ చేయించాడు దానికి ఖర్చు అక్షరాల 10 లక్షల వరకు అయిఉండవచ్చు అని తెలుస్తుంది

ఈ ఆస్పత్రికి మూడుసార్లు మూడు నాలుగు సార్లు కలెక్టర్ సత్యప్రసాద్ విజిట్ చేసి పరిశీలించారు బిల్డింగ్ ఊరడం వర్షాలకు రోగులు వాళ్లు తడుస్తూ వివిద వ్యాధులు తెచ్చుకునే విధంగా తయారైన ఆసుపత్రి కనీస అవసరాలు అయినా తీర్చడం పట్ల పై రోగులు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు

ఈవర్షకాలము వచ్చిందంటే వైరల్ ఫీవర్ వల్ల హాస్పిటల్లో బెడ్లు సరిపోతలేవని ఒక్కొక్క రోజుఅవుట్ పెసంట్స్ 500 వరకు వస్తున్నారని కానీ అందరికీ చూడలేకపోతున్నారని ఏది ఏమైనా హాస్పిటల్లో చూడని పరిస్థితిలో ఉంటే అఅందరూ జగిత్యాల ప్రైవేట్ హాస్పిటల్ ను ఆశ్రఈస్తున్నారు ఇంత పెద్ద వైద్య విధాన పరిషత్ అయినందున ప్రజలు సంతోషపడ్డారే కానీ ఇలాంటి వైద్య పరిషత్ అనుకోలేదని ప్రజలు వాపోతున్నారు ఇప్పటికైనా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రభుత్వ అధికారులతో మాట్లాడి సౌకర్యాలు ఏర్పాటు చేస్తారని ప్రజలు నమ్ముతూన్నారు ఈ పట్టణానికి 17 కిలోమీటర్ల దూరంలో పకృతి రమానియాల మధ్య సొగసులు విరాజీమ్ముతూ గోదావరి ప్రవహిస్తుంది అందమైన అడవులు ఉండి కూడా వర్షాల వల్ల వైరల్ ఫీవర్ రావడం జిల్లాలో రాయికల్ మండలము నుండి డెంగ్యూ మలేరియా టైపేట్ ప్లేట్లెట్లు పడిపోవడం అనే వ్యాధులు వల్ల



ఇదే అదును చూసి జగిత్యాల ప్రైవేట్ ఆస్పత్రుల వారు వారి ఇష్టానుతిగా చార్జీలు వేస్తున్నారని ఏమి చేయలేని స్థితిలో డబ్బులు కడుతున్నారు అందుకే వైద్య విధాన పరిషత్ అయినందుకు ఖర్చు తగ్గుతాయి అని రోగులు అనుకున్నారు కానీ లాభం లేదు

ఈ ఆస్పత్రిలో పిల్లల డాక్టర్ గా శశికాంత్ రెడ్డి ఆడవారి కోసం రజిత, సృజన రెడ్డి శ్రీకాంత్ మత్తు డాక్టరు అన్ని వ్యాధులకు డాక్టర్ అనిల్ ఊపిరితిత్తుల కొరకై డాక్టర్ వాణి చూస్తూన్నారు ఇక ప్రభుత్వ నర్సులు 15 మంది ఉండగా హెడ్ నర్సులుగా పద్మావతి సుమలత ఉన్నారు ఏఎన్ఎం లుగా 14 మంది ఉన్నారని వీరు మాత్రం ప్రభుత్వం ఇచ్చిన డ్రస్సులు మాత్రం వేయక సామాన్య రోగుల మాదిరిగా ఉంటున్నారు ఎవరు డాక్టరు !ఎవరున్నారు నర్సులు!! ఎవరు రోగి!!! అని వచ్చిన రోగులు వారికి వారి ప్రశ్నించుకుంటున్నారు కనీసం డ్యూటీ సమయములో వారికిచ్చినా డ్రెస్సులను తిరుగాలని రోగులను పక్షించాలని వారికి తెలుపు అంటే దాని ద్వారా వారి సగంలో రోగం తగ్గుతుందని డాక్టర్ అయినా నర్సులు అయినా టెక్నీషిన్ అయినా వారికి ఇచ్చిన తెల్లాడ్రెస్సులు ఉపయోగించుకొని రోగులకు కనాపడాలని దానితో వారికి సగము రోగం తగ్గుతుందని ప్రజలు అనుకుంటున్నారు

ఇక విరే కాకుండా 4వ తరగతి ఉద్యోగస్తులు 13 మంది ఉన్నారు రోగులు మాత్రం 200 నుండి 500 లోపు ఓపి పేషెంట్లు వస్తున్నారని అది కాక ఖానాపూర్ కడెం రాయికల్ మండలంలో ప్రతి గ్రామంలో నుండి ప్రసూతి కొరకు రాయికల్ అస్పత్రిలో బెడ్లు సరిపోక వారి ఇంటి నుండి మంచాలు తీసుక వచ్చినా సందర్భంలు ఆస్పత్రిలో మాత్రం 30 బెడ్ లు ఉండగా అందులో 10 బెడ్లు ప్రసూతి కొరకు 20 బెడ్లు వివిధ రోగాలకు ట్రీట్మెంట్ చేస్తున్నారని రోగులకు బెడ్లు సరిపోక జగిత్యాల ప్రైవేట్ ఆస్పత్రిల కు వెళ్తున్నారు ఏది ఏమైనా వైద్య విధాన పరిషత్తుగా ఈ ఆసుపత్రిమరి అన్ని వసతులు ఏర్పాటు చేయాలని దీనిపై స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చొరవ తీసుకొని అభివృద్ధి పరుస్తాడని రాయికల్ మండల ప్రజలు కోరుతున్నారు

ఇక రోగుల విషయానికి వస్తే పాము తేలు కరిచిన కుక్క కోతులు ఏదైనా విష జంతువు కరిస్తే వెంటనే రాయికల్ ఆస్పత్రి సందర్శించాలని అన్ని విధాల మందులు ఉన్నాయని ప్రజలకు తెలుపాలని ఇక ఎమర్జెన్సీ డాక్టర్ 24 గంటలు ఉంటాడని ఏ సమయంలోనైనా ఆసుపత్రికి వస్తే సరియైన ట్రీట్మెంట్ ఇచ్చేందుకు డాక్టర్ సిద్ధంగా ఉన్నారని తెలుస్తుంది

కానీ ఆస్పత్రి పోతే మాత్రం వారు డ్రెస్ తోడుక్కోకపోవడం వల్ల పేషెంట్ ఎవరు నార్స్ ఎవరు అని ప్రజలు ఎవరిని అడగలేకపోతున్నారు రోగులతో కూడా సరిగా మాట్లాడలేకపోతున్నారు వారిపై నర్సులు దుర్భాషలాఆడుతున్నారు ఇక అంబులెన్సు 102 లో ప్రెగ్నెన్సీ ఉన్నవారిని ఇంటి నుండి తీసుకురావడం ప్రసూతి అయిన తర్వాత ఇంటికి చేర్చడం జరుగుతుంది కానీ గతంలో కెసిఆర్ కిట్టు ఉండే ! కనీసం కెసిఆర్ కిట్టు లాగా ఇందిరమ్మ కిట్టుగా పేరు మార్పు చేసి అట్టి స్కీమ్ను పునరుద్ధరించాలని రోగులు కొరుతున్నారు అప్పుడు కొన్ని డబ్బులు కూడా వస్తుండెను అట్టి డబ్బులు కూడా ఇప్పుడు రావడం లేదు అని ప్రశుతి అయిన వారు ఆవేదనతో చెప్పారు ఎమర్జెన్సీగా 108 అంబులెన్స్ యధావిధిగా ఉంటుందని తెలిసింది

కానీ రాయికల్ కు రెండు అంబులెన్సులు ఇవ్వాలని రాయికల్ నుండి జగిత్యాలకు వెళ్లాలంటే 25 కిలోమీటర్లు ప్రయాణించి ఆసుపత్రికి చేరుకోవలసి వస్తుందని అందుకే రాయికల్ కు రెండు అంబులెన్సు లు అవసరం తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు ఈ వైద్య విధాన పరిషత్ ద్వారా రాయికుల్ కు మంచి భవిష్యత్తు ఉందని అనుకున్నారుతప్ప !!ఆశపడలేదు!!!

తప్పనిసరిగా రాయికల్ వైద్య విధాన పరిషత్తులు 100 పడకల ఆసుపత్రిగా చేర్చాలని చేయాలని కలెక్టర్కు సాధిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జీవన్ రెడ్డికి, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కి ప్రభుత్వన్ని రాయికల్ మండల ప్రజలు కోరుతున్నారు

## విద్యార్థులు గోవుల పెంపకం పై మక్కువ చూపాలి

**రాయికల్ పట్టణం, సెప్టెంబర్ 16,( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో ఈరోజు విద్యార్థులు గోవుల పెంపకం పై మక్కువ చూపాలని,గో సంతతిని రక్షించాలనే అవగాహన కలిగి ఉండాలని గో సేవా సమితి రాయికల్ మండలం సభ్యులు ఎనుగందుల రమేష్, శ్రీ గద్దె సుమన్ లు అన్నారు.మంగళవారం రాయికల్ పాఠశాల లో వారు విద్యార్థులకు ఆవుల పెంపకం వల్ల ప్రజలకు,పర్యావరణానికి జరిగే మేలును వివరించారు.తెలంగాణ గో సేవా విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 17న రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) లో గో విజ్ఞాన పరీక్షలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.ఈసందర్భంగా విద్యార్థులకు గోవు పర్యావరణ పరిరక్షణలో శాస్త్రీయ విజ్ఞానం అనే పుస్తకాన్ని పంపిణీ చేశారు.ఆవుల గొప్పదనాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.రాజశేఖర్,ఎ.పద్మ, చెరుకు మహేశ్వర శర్మ,యస్. శోభ తదితరులు పాల్గొన్నారు

## అదనపు కట్నం కోసం భార్యను వేధింపులు

### ఆత్మహత్య చేసుకునేలా చేసిన భర్తకు జైలు శిక్ష



**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 16, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా పరిధిలోని కొలిమిగుండ్ల మండలం చింతలయపల్లి గ్రామంకు చెందిన నంద్యాల గోపాల్ కూతురైన రాజేశ్వరికి 2006 సంవత్సరంలో అనంతపురం జిల్లా పెద్దపప్పురు మండలం చాగల్లు గ్రామానికి చెందిన కనకం కృష్ణయ్యతో వివాహం కావడం జరిగింది. రాజేశ్వరిని సుమారు 12 సంవత్సరములు బాగుగా చూసుకున్నారని, తరువాత 4 సంవత్సరాల నుండి కనకం రాజేశ్వరిని అతని భర్త కృష్ణయ్య, కృష్ణయ్య చిన్నాయన నారాయణ ఇద్దరు కలిసి ఆమెను అదనపు కట్నం తీసుకొనిరావాలని, శారీరకంగా మానసికంగా వేదించేవారని, ఆ వేధింపులు భరించలేక కనకం రాజేశ్వరి జీవితంపై విరక్తి చెంది చనిపోవాలని 4.3.2022వ తేదీన తన స్వగ్రామం చింతలాయపల్లెలో సూపర్ వాస్మోల్ త్రాగినదని, వెంటనే చికిత్స నిమిత్తం ఆమెను తాడిపత్రి ఆసుపత్రిలో చేర్పించినారని, తాడిపత్రి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కోలుకొనలేక రాజేశ్వరి రాత్రి 9 గంటల సమయంలో చనిపోయినదని ఆమె తండ్రి నంద్యాల గోపాల్ 05.03.2022 ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్ ఎస్ఐ హరినాథ్ రెడ్డి కొలిమిగుండ్ల కేసు నమోదు చేసి విచారించి ఛార్జ్ షీట్ వేయడమైనది. సదరు కేసుకు సంబంధించి నంద్యాల కోర్టులో పిపి మోతిలాల్ నాయక్ వాదనలు వినిపించగా విచారణ అనంతరం నంద్యాల ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి తంగమణి ముద్దాయి అయిన కనకం కృష్ణయ్య క్రింద 3 సంవత్సరముల శిక్ష, రూ.2000/- జరిమాన, 306 క్రింద 7 సంవత్సరముల శిక్ష, %=౦%.2000 జరిమాన విధిస్తూ ఈదినం అనగా మంగళవారం తీర్పు చెప్పడం జరిగినది.

## పాత్రికేయుడిని పరామర్శించిన టియుడబ్ల్యూజే (ఐజేయు) నాయకులు



**మల్లాపూర్ సెప్టెంబరు 17 (రిపబ్లిక్ న్యూస్)**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన మల్లాపూర్ మండలం మన తెలంగాణ రిపోర్టర్ మిడిదొడ్డి మల్లేష్ ను, టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాస్ రావు వేంపల్లిలోని ఆయన నివాసంలో మంగళవారం పరామర్శించారు.మల్లేష్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగుల గోపాల్ చారి, జిల్లా కోరెపు రాజ్ కుమార్ జిల్లా సహాయ కార్యదర్శి,జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగిరెడ్డి రఘుపతి, పాత్రికేయులు సింగిడి శంకర్,వాసం లింబాద్రి,వాసరి రవి,సురేష్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు రెడ్డప్ప ఆకస్మిక మృతి

**చౌడేపల్లి సెప్టెంబర్ 16 రిపబ్లిక్ న్యూస్**



మండల విశ్వబ్రాహ్మణ అధ్యక్షుడు రెడ్డప్ప ఆకస్మికంగా మృతి చెందాడు గత 10 సంవత్సరాలుగా విశ్వబ్రాహ్మణులకు ఆయన అనేక సేవలు చేశారు గత కొన్ని రోజులుగా ఆయన అనారోగ్యంతో బాధపడుతూ రెడ్డప్ప మృతి చెందారు ఆయన మృతికి మండలంలోని విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కార్యకర్తలు సంతాపాన్ని వ్యక్తం చేశారు

## మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయటం సమంజసం కాదు

### : రాష్ట్ర విద్యార్థి విభాగ కార్యదర్శి కళ్యాణ్ భరత్

**చౌడేపల్లి సెప్టెంబర్ 16 రిపబ్లిక్ న్యూస్**



రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం సమంజసం కాదని వైకాపా రాష్ట్ర విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్ అన్నారు మంగళవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ

రాష్ట్రంలో ఉన్న మొత్తం 17 మెడికల్ కాలేజీ లను గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అప్పటి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ప్రస్తుత ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కృషి తో రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశారన్నారు వీటితో పాటు ఇప్పటికే ప్రారంభమైన కళాశాలలో 750 మంది విద్యార్థులు అడ్మిషన్ లో ఉన్నారన్నారు అంతేకాకుండా 2024 ఎన్నికల ముందు విజయనగరం పులివెందులలో మెడికల్ కళాశాలలు ప్రారంభం అయ్యాయన్నారు కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయటం ఎంతవరకు సమంజసమని రాష్ట్ర విద్యార్థి విభాగం తరపున ప్రైవేటీకరణ విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు పేద విద్యార్థులు జీవితాల్లో వెలుగు నింపాలని అప్పటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సంకల్పాన్ని నెరవేర్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిదే అన్నారు అదేవిధంగా పుంగనూరు శాసనసభ్యులు మాజీ మంత్రి వర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కృషితో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో భాగం అయినటువంటి మదనపల్లిలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేశారు అని కొనియాడారు దాని నిర్మాణ పనులను నిలుపుదల చేసిసన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు ఈ కార్యక్రమంలో నాగేంద్ర, మల్లికార్జున, షేర్ ఖాన్ ,చాన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఓజోన్ పొర సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**బనగానపల్లె రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 16**




బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ ఓజోన్ పొర సంరక్షణ దినోత్సవంను కళాశాల ప్రిన్సిపాల్ డా ఎస్ లలిత అధ్యక్షతలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోవెలకుంట్ల ఎస్ వి బి డిగ్రీ కళాశాలలో రసాయనిక శాస్త్ర అధ్యాపకురాలు అన్నపూర్ణ పాల్గొన్నారు.కార్యక్రమానికి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ లలిత మాట్లాడుతూ మాట్లాడుతూ ఓజోన్ పొర అనేది భూమి మీద జీవరాశులను సూర్యుని హానికర అల్ట్రావయొలెట్ కిరణాల నుండి రక్షించే సహజ కవచం. ఈ పొరను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత. పర్యావరణానికి మేలు చేసే జీవన శైలిని అవలంబించడం ద్వారా ఓజోన్ పొర రక్షణ సాధ్యమవుతుంది" అని ఆమె పేర్కొన్నారుఅనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న అధ్యాపకురాలు అన్నపూర్ణ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ 1987లో కుదిరిన మాంట్రియల్ ప్రోటోకాల్ ద్వారా ప్రపంచ దేశాలు ఓజోన్ పొరను కాపాడటానికి కృషి చేశాయి. ప్రస్తుతం ఓజోన్ పొర మళ్లీ పునరుద్ధరించబడుతోందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో ముందుండాలి" అని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా అధ్యాపకుడు డా. జె. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఓజోన్ పొర భవిష్యత్ తరాలకు సహజ రక్షణ కవచం. కాలుష్య నియంత్రణ, చెట్లు నాటడం, పర్యావరణానికి హాని చేసే ఉత్పత్తులను ఉపయోగించకపోవడం ద్వారా విద్యార్థులు ఓజోన్ పొర రక్షణలో కీలక పాత్ర పోషించాలి" అన్నారు.ఎన్. ఉమామహేశ్వరరెడ్డి భౌతికశాస్త్ర ఉపన్యాసకులు మాట్లాడుతూ:"మాంట్రియల్ ప్రోటోకాల్ను అన్ని దేశాలు సమర్థవంతంగా అమలు చేస్తున్నందువల్ల 2060 నాటికి ఓజోన్ పొర పూర్తిగా పూర్వస్థితికి వస్తుందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. ఇది ప్రపంచవ్యాప్తంగా సహకారానికి గొప్ప ఉదాహరణ" అని వివరించారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో డి.వి. రవికుమార్ అధ్యాపకులు డా. కె. బడేసాహెబ్, డా. కె. రామకృష్ణ, డా. ఎస్.ఎం.డి. గౌస్, డా. జె. వసుంధరమ్మ, ఎ. కౌశల్యాదేవి, డా. నాగతిమ్మయ్య, సి. వరలక్ష్మి మరియు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

## శాంతిపురం మండలంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సమావేశం



**శాంతిపురం సెప్టెంబర్ 16 (రిపబ్లిక్ న్యూస్)**

శాంతిపురం మండలం చాలా రోజుల తర్వాత ఎస్సీ ఎస్టీ మీటింగ్ మీటింగ్ అధికారులు నిర్వహించారు

ఎస్సీ, ఎస్టి విజిలెన్స్ అండ్ మోనిటరీ సమావేశం వాడి వేడిగా జరిగిందిలిదళితులపై జెరుగుతున్నటువంటి దాడులు గురించి. కుల వివక్షత గురించి. రెవెన్యూ పరమైన విషయాల గురించి అనేక సమస్యల గురించి చర్చించడం జరిగింది

సమస్యలు ఏ కరువు పెట్టిన దళిత గిరిజన నాయకులు



సమస్యలన్నీ పరిష్కరిస్తామని అధికారుల హామీ

సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు రాకపోవడంపై ఆగ్రహం 75 సంవత్సరాల నుండి తాగడానికి నీళ్లు ఉండడానికి ఇల్లు, చనిపోతే స్మశానాలు, వీధి దీపాలు, సిసి రోడ్లు ప్రభుత్వ భూముల ఆక్రమణ దళిత గిరిజన సమస్యల మీద స్పష్టంగా మాట్లాడిన దళితనేతలు కంద స్వామి, దేవరాజ్ మాదిగ, రాజు, కుమార్, వేణు బాల చంద్రబాబు. బాలకృష్ణ. మహేష్. తిమ్మరాయప్ప రాజు. రవి దళిత నాయకులు పాల్గొన్నారు



అధికార బృందం తాసిల్దార్ శివయ్య గారు, మండల అభివృద్ధి అధికారి ప్రేమ్ కుమార్ గారు, రాళ్ళబుదుగురు ఎస్సై నరేష్ గారు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు...

# మున్సిపాలిటీ "చెత్త" స్వామి





## పర్యవేక్షణలోపించి - పారిశుద్ధ్యం పడకేసి

**అనంతపురం కార్పొరేషన్, సెప్టెంబర్ 16, (రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం మున్సిపాలిటీలో పర్యవేక్షణ లోపించి పారిశుధ్యం పడకేసింది.ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయి దుర్వాసన రావడంతో ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు . కొందరైతే భరించలేక ముక్కులు మూసుకొని మరీ వెళ్తున్నారు. దుర్వాసనతో ఊపిరి తిత్తులు చెడి పోయే ప్రమాదం ఉంది.క్యాన్సర్ వంటి ప్రమాదకర జబ్బులు వచ్చే అవకాశం ఉంది.

### కమిషనర్ స్పందించకపోతే?...

డంపింగ్ యార్డులు ఉన్నా కూడా మున్సిపాలిటీ అధికారులు ఏమాత్రం వినియోగించడం లేదా .మున్సిపాలిటీ యంత్రాంగం పర్యవేక్షణ లోపించడంతో ప్రజలకు అనేక ఇబ్బందులు తప్పడం లేదు. తరచూ దుర్వాసన, దోమలతో నానా అవస్థలు పడుతున్నారు. దీంతో కొందరు రోగాల బారిన పడుతున్నారు. మున్సిపాలిటీ పరిస్థితి ఇంత దారుణంగా ఉన్నా కమిషనర్ స్పందించకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.నగర జనాభాకు తగ్గట్టుగా

### అధికారులు పారిశుధ్య కార్మికులను పెంచారా?...

ప్రస్తుతం మున్సిపాలిటీలో తక్కువ మంది పారిశుధ్య కార్మికులు పని చేస్తున్నారనే విమర్శలు ఉండగా, పారిశుధ్య కార్మికులు అంతంత మాత్రమే పనిచేస్తున్నట్లు విమర్శలు వెళ్ళువెత్తుతున్నాయి.దీంతో ఉన్నవారిపై పని భారం పడుతోంది. మరోవైపు అధికార యంత్రాంగం నిర్లక్ష్యంతో పట్టణంలో రోజు రోజుకి పారిశుధ్యం క్షీణిస్తోంది.ఏ వీధిలో చూసినా రోడ్లపై చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయి.వార్డులు దుర్వాసన రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రధాన వార్డులలో ప్రధాన కూడళు అధ్వానంగా తయారయ్యాయి.

### వార్డులను శుభ్రం చేయించరేమి స్వామి?...

కొంతమంది చెత్తను తీసుకొచ్చి రోడ్ల మీద వేయడంపై సమస్య మరింత పెరిగింది. దీంతో దోమలు వృద్ధి చెంది విషజ్వరాలతో భయ పెడుతున్నాయి. మున్సిపల్ కమిషనర్ ఏమాత్రం పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి కమిషనర్ పై చర్యలు తీసుకొని వార్డులను శుభ్రం చేయించాలని నగర ప్రజలు కోరుతున్నారు.

### కాల్వల మురుగునీరు పారదు ..
### దుర్వాసన రాకుండా మానదు

ఇళ్ల దగ్గరే చెత్త దిబ్బలు వేయడంతో దుర్వాసనను భరించలేకపోతున్నా మంటూ కొందరు మహిళలు ఆక్రోషం వెలబుచ్చారు. దారి వెంబడి వెళ్లాలన్న, రావాలన్న దుర్గంధ వాసనను ఎలా భరించాలంటూ ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు.అనంతపురం నగరపాలక సంస్థ అద్వాన్నంగా మారింది. మునిసిపాలిటీ పరిధిలో ఉన్న డివిజన్లలో మురుగు కాలువలు చెత్త తో నిండి పారకుండా చెత్తంతా కుప్పగా చేరింది. వాటిని తొలగించకుండా అలాగే వదిలేశారు. కాల్వలు చెత్తతో పేరుకుపోయి దుర్వాసన వస్తుండడంతో ప్రజలు,పాద చారులు, ద్విచక్ర వాహనదారులు ముక్కులు మూసుకొని వెళ్లాల్సి వస్తోంది. ద్విచక్ర వాహనదారులు అయితే ఒక చేత్తో ముక్కు మూసుకుని మరో చేత్తో డ్రైవింగ్ చేయాల్సి వస్తోంది. దీంతో ద్విచక్ర వాహనదారులు ప్రయాణంలో తీవ్ర అసౌకర్యాలకు గురవుతున్నారు. ద్విచక్ర వాహనదారులు వంటి చేత్తో వాహనం నడపడం వల్ల ప్రమాదవశాత్తు ఏదైనా సంఘటన జరిగితే బాధ్యత ఎవరిది. మురుగు కాల్వలను శుభ్రపరచకుండా వదిలేశారు.

మున్సిపాలిటీ పరిధిలో పర్యవేక్షణ అధికారులు నిర్లక్ష్యంతో వ్యవహరించడం వలన కిందిస్థాయి సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహిస్తున్నారు. దీంతో నగరంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచరు. డివిజన్లో మురుగు కాల్వలను శుభ్రపరచరు. కేవలం అక్కడక్కడ మాత్రమే చెత్తను తొలగించి చేతులు దులుపుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసిన అధికారి మున్సిపాలిటీలో లేరు. ఒకవేళ పర్యవేక్షణ చేసిన అంతంత మాత్రమే. సిబ్బంది మాత్రం "హుస్సేనప్ప తాటి మేరకు పోయినట్లు"వ్యవహరిస్తుండటం హాస్యాస్పదం. అందులో భాగంగానే పారిశుద్ధ్య కార్మికులు చెత్తను తొలగించరు, తొలగించినచోట బ్లీచింగ్ పౌడర్ చల్లరు. ఆ ప్రదేశాలు దుర్గం దాన్ని వెదజల్లుతున్నాయి. కొన్ని డివిజన్లలో చెత్తకుండీల ప్రాంతంలో బ్లీచింగ్ పౌడర్ చల్లుతారు మరికొన్ని డివిజన్లలో బ్లీచింగ్ పౌడర్ చల్లారు. బ్లీచింగ్ పౌడర్ పారిశుద్ధ్య కార్మికులకు వ్యాపారమైంది. ఇది అధికారులు కూడా తెలిసే చేస్తున్నారు. మున్సిపాలిటీ" చెత్త" స్వామి..పారిశుద్ధ్యన్ని మెరుగుపరచరు... ప్రజలారోగ్యాన్ని కాపాడరు.

అర్బన్ డివిజన్ల లో పారిశుద్ధ్యన్ని మెరుగుపరచకుండా నిర్లక్ష్యం వహించిన అధికారులు, సిబ్బందిపై , వీరికి సహకరిస్తున్న నగర కమిషనర్ "బాలస్వామి" పై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు కోరుకుంటున్నారు.

### అధికారులు కేవలం డ్యూటీలకే పరిమితమా...

నగరంలో ఎటు చూసినా పారిశుద్ధం పడకేసిన అధికారులలో స్పందన లేదు. క్షేత్రస్థాయి విధినిర్వహణలోపర్యవేక్షణ లోపం కారణంగా మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం పడకేసిందని చెప్పవచ్చు. ప్రజారోగ్యాన్ని గాలికొదిలేసి కేవలం వేతనాల కోసమే పని చేస్తున్న అధికారులు, సిబ్బందిపై నగర కమిషనర్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. చెత్త కుప్పలు నిండిపోయి ఆ పరిసర ప్రాంతమంతా దుర్వాసన వెదజల్లుతున్నా కూడా అధికారులలో చలనం లేదు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే అధికారులే నిర్లక్ష్యం చేస్తుంటే కిందిస్థాయి సిబ్బంది తూతూ మంత్రంగా పనిచేస్తున్నారు.





# ప్రజా "రిపబ్లిక్" కథనానికి స్పందన




ట్రాఫిక్ నియంత్రణలో
నిఘా వైఫల్యం
పోలీసులు విధులకు మాత్రమే పరిమితం
ధనార్జనే ధ్యేయం ... విధి నిర్వహణ శూన్యం
నిఘా వైనం ... చర్యలు శూన్యం

**అనంతపురం క్రైమ్, సెప్టెంబర్ 16, (రిపబ్లిక్ న్యూస్):** ప్రజా రిపబ్లిక్ లో "ట్రాఫిక్ నియంత్రణలో నిఘా వైఫల్యం" అనే కథనానికి స్పందనగా... పోలీసులు జిల్లాలో విస్తృతంగా వాహనాలు తనిఖీ చేపట్టారు.

ప్రజా రిపబ్లిక్ ఎఫెక్ట్

### జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీ

జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు జిల్లాలో అన్ని మున్సిపల్ పట్టణాలు, మండల కేంద్రాలలోని కూడళ్ళులో మంగళవారం జాతీయ రహదారులపై ఎస్ ఐ , సిబ్బంది విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. అనంతరం సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవ్ లకు దూరంగా ఉండాలని సూచనలు చేశారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని సూచించారు.రోడ్డు భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీస్ సిబ్బంది చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలియజేశారు. ముఖ్యంగా మైనర్ల వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. కావున తల్లిదండ్రులు వారిపై నిఘా ఉంచి మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తెలియజేశారు. అందులో భాగంగానే అతివేగం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, ఓవర్‌లోడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఆటో సైడ్ సిట్టింగ్ అనధికార పార్కింగ్ మొదలైన ఉల్లంఘనలకు జరిమానాలు విధించాలని ఆదేశాలు జారీ చేశారు.అలాగే సరైన పత్రాలు లేని వాహనాలను, నంబర్ ప్లేట్లు లేకుండా రోడ్లపై వాహనాలను నడిపిస్తే సీజ్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా సీనియర్ పాత్రికేయుడు మహేష్ యాదవ్ జన్మదిన వేడుకలు.

సీనియర్ జర్నలిస్టులు, సహచరులు ఘనంగా అభినందనలు.



**నంద్యాల, సెప్టెంబర్ 16,(ప్రజా రిపబ్లిక్):** నందిపత్రిక కార్యాలయంలో మంగళవారం సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్ మహేష్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు, రిపోర్టర్లు, సహచరులు పాల్గొని ఆయనను అభినందించారు.కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మహేష్ యాదవ్ కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా పత్రికా రంగానికి ఆయన అందిస్తున్న సేవలను ప్రముఖులు గుర్తుచేసి, మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు ప్రస్తుతం ప్రింట్ మీడియా సంక్షోభంలో ఉన్న తరుణంలో నంది పత్రిక మరియు పల్లె వెలుగు దినపత్రికలను విజయవంతంగా పాఠకుల కు చేరువ చేయడం అభినందనీయమనీ పలువురు కొనియాడారు.ఈ వేడుకలకు ప్రజారిపబ్లిక్ ఎడిటర్ నాగేంద్ర, ఆంధ్రప్రభ సీనియర్ జర్నలిస్ట్ వేణుగోపాల్ రెడ్డి, నంది పత్రిక సీనియర్ రిపోర్టర్లు వెంకట్,సుధీర్, సీనియర్ సుబ్బు, పల్లెవెలుగు రిపోర్టర్ శివకుమార్ నాయుడు,అనిల్, షేక్ సమీర్ తదితరులు పాల్గొన్నారు. సీనియర్ రిపోర్టర్లు హాజరై మహేష్ యాదవ్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పత్రికా సహచరులు ఆయనతో అనుభవాలను పంచుకున్నారు. సమాజ సమస్యలపై నిష్ఠతో రిపోర్టింగ్ చేస్తున్న మహేష్ యాదవ్ కృషి అందరికీ ఆదర్శమని పలువురు పేర్కొన్నారు.

# మార్కెట్ యార్డులో ఉల్లి కొనుగోలు ప్రారంభం
## సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 16,( రిపబ్లిక్ న్యూస్):** ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రతీ గురు, శుక్రవారాలలో ఉల్లి కొనుగోలు చేస్తామని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తెలిపారు. పంట పూర్తిగా పక్వానికి వచ్చిన తర్వాతనే కోత కోయాలని రైతులకు సూచించారు. పండిన ఉల్లిని గ్రేడింగ్ చేసి, ఆరబెట్టిన తర్వాతే మార్కెట్ యార్డుకు తీసుకురావాలన్నారు. తీసుకువచ్చిన పంటకు ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధర లభిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com